


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 16-08-2022 | VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 282 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## అనుమానాలను పటాపంచలు చేస్తూ
# భారత్ నిలిచి గెలిచింది

### ఎర్రకోటపై జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ప్రధాని





దిల్లీ: త్యాగధనుల పోరాట ఫలితమే మన స్వాతంత్ర్యమని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. మహనీయులు మనకు స్వాతంత్ర్యాన్ని అందించారని.. బానిస సంకెళ్ల ఛేదనలో వారి పోరాటం అనుపమానమని కొనియాడారు. గాంధీ, సుభాష్‌చంద్రబోస్, అంబేడ్కర్ వంటివారు మార్గదర్శకులని చెప్పారు. ఎంతోమంది సమరయోధులు తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలేశారన్నారు. మహనీయుల తిరుగుబాట్లు మనకు స్ఫూర్తి అని చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దిల్లీలోని ఎర్రకోటపై జాతీయ జెండాను ప్రధాని మోదీ ఎగురవేశారు. అనంతరం జాతినుద్దేశించి ఆయన ప్రసంగించారు.

**మన ముందున్న మార్గం కఠినమైనది**

“‘దేశ ప్రజలందరికీ సాతంత్ర్య వజ్రోత్సవ శుభాకాంక్షలు. ప్రపంచవ్యాప్తంగా భారత

తరువాయి 2లో..

## ఎందరో మహానుభావుల పోరాటం,
# త్యాగ ఫలితమే దేశ స్వాతంత్ర్యం

### తెదేపా అధినేత చంద్రబాబు



**గుంటూరు (విజయభాను న్యూస్) :** ఎందరో మహానుభావుల పోరాటం, త్యాగ ఫలితమే దేశ స్వాతంత్ర్యం అని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. గుంటూరు జిల్లా చేబ్రోలులో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. సమరయోధుల స్ఫూర్తితో దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. పేదప్రజల అభ్యున్నతి కోసం పనిచేయాలనే ఆశయంతో ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చారని.. ఇప్పటికీ తెలుగుదేశం పార్టీ అదే లక్ష్యంతో పనిచేస్తోందన్నారు. నదుల అనుసంధానం దేశ చిరకాల వాంఛ అని.. అందుకోసం కృషి కొనసాగాలని ఆకాంక్షించారు. డిజిటల్ యుగంలోనూ అవినీతి ఆమోదయోగ్యం కాదని.. అవినీతి ఉన్న చోట అభివృద్ధి ఉండదని చంద్రబాబు స్పష్టం చేశారు. దిల్లీలో జరిగిన ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ సమావేశంలో తాను చేసిన సూచనలను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా చంద్రబాబు ప్రజలకు

తరువాయి 2లో..

# ఘనంగా 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### ఆకట్టుకున్న ప్రభుత్వ శకటాలు - అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : జిల్లాలో 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖా మాత్యులు మరియు జిల్లా ఇన్ చార్జి మంత్రి గౌ. విడదల రజని ముఖ్య అతిధిగా పాల్గొని పోలీసు బ్యారెక్స్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ జెండాను ఎగరు వేసి జెండాకు గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీసు దళాలు కవాతు నిర్వహించారు. పెరేడ్ గ్రౌండ్స్ లో వాహనం పై పోలీసుల గౌరవ వందనాన్ని మంత్రి విడదల రజని,

తరువాయి 8లో..





## స్వాతంత్ర్య పోరాటం మహోన్నతం...
# ప్రపంచంతో పోటీపడి ప్రగతి సాధన

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి





**విజయవాడ (విజయభాను న్యూస్) :** జాతీయ జెండా మనందరి స్వాతంత్ర్యానికి, ఆత్మగౌరవానికి, ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యానికి ప్రతీక అని ఏపీ సీఎం జగన్ అన్నారు. అతివాదం, మితవాదం, విప్లవ వాదం.. ఇలా మార్గాలు వేరైనా గమ్యం మాత్రం ఒక్కటేనని.. అదే స్వాతంత్ర్యమని చెప్పారు. అహింసే ఆయుధంగా.. సత్యమే సాధనంగా సాగిన ఆ శాంతియుత పోరాటం భారత దేశానికే కాకుండా ప్రపంచ మానవాళికి మహోన్నత చరిత్రగా.. తిరుగులేని స్ఫూర్తిగా కలకాలం నిలిచే ఉంటుందని

తరువాయి 2లో..

## కుల, మత ప్రస్తావన లేని రాజకీయాలు
# దేశానికి కావాలి..

### జనసేన అధినేత పవన్ కళ్యాణ్



**విజయవాడ (విజయభాను న్యూస్) :** ఎందరో యోధుల త్యాగాల ఫలితమే ఇవాళ మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పవన్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమం స్ఫూర్తితో జనసేన స్థాపించబడిందన్నారు. ఎవరినైనా కలపడం కష్టం.. విడదీయడం సులభమన్నారు. కుల, మత ప్రస్తావన లేని రాజకీయాలు దేశానికి కావాలన్నారు. ప్రాంతీయతను విస్మరించని జాతీయవాదం కావాలి.. దాన్ని విస్మరిస్తే విచ్ఛిన్నమేనన్నారు. వైజాగ్‌లో పరిశ్రమల కాలుష్యం కానీ.. ఆక్వా వల్ల నీరు, భూమి కాలుష్యం అయిపోయింది.. వీటిని కాపాడటమే జనసేన బాధ్యతన్నారు. ఒక మసీదు, ఒక చర్చికి అపవిత్రం జరిగితే మనం బలంగా ఏ విధంగా ఖండిస్తామో.. దేవాలయాలకు అలాంటి పరిస్థితి వస్తే అంతే బలంగా ఖండిస్తామని..

తరువాయి 4లో..



# ఎందరో త్యాగాల ఫలితమే స్వాతంత్ర దినోత్సవం




విశాఖ సిటీ(విజయభాను న్యూస్) : బ్రిటిష్ వారి చెర నుండి భారతీయులను విడిపించడానికి ఎంతో మంది మహానుభావులు చేసిన త్యాగాల ఫలితమే నేడు మనం జరుపుకుంటున్న స్వాతంత్ర దినోత్సవం అని ఎంవిపి లోని ఏ.ఎస్. రాజా మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సి.హెచ్. సాంబశివరావు పేర్కొన్నారు. సోమవారం స్వాతంత్ర దినోత్సవాన్ని కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయజెండా ను కళాశాల కరెస్పాండంట్ తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భారతదేశం, భారతీయ ప్రజల యందు ప్రేమాభిమానాలు కలిగి ఉండాలన్నారు. జన్మనిచ్చిన తల్లి, దేశం ఒకటేనన్నారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థినిలు,ఎన్ సిసి క్యాడేట్స్ చెన్నా ప్రణాళిక, యోగిత, రాజేశ్వరి లు చేసిన దేశభక్తి గీతాల నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని చెన్నా ప్రణాళిక మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవపు చరిత్రను, మహానుభావుల త్యాగాలను గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ దేశభక్తిని కిలిగి ఉండాలన్నారు. ఏ కులమైనా, ఏ మతమైనా, ఏ ప్రాంతమైన ఐకమత్యాన్ని ప్రబోధించేదే భారతదేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఊర్మిళాదేవి, స్పోర్ట్స్ అండ్ ఫిజికల్ ట్రైనర్ నాగలత, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే దేశభక్తి పెంపొందించుకోవాలి

**- ప్రతిభే విజయానికి కొలమానం హైకోర్టు జస్టిస్ డి.వి.ఎస్.ఎస్.సోమయాజులు**

**- ఏవిఎన్ కళాశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**



విశాఖపట్నం(విజయభాను న్యూస్) : బ్రిటిష్ పాలకులపై పోరాడి దేశం కోసం ప్రాణాల ర్పించిన స్వాతంత్ర్య సమర యోధులను నేటితరం గుర్తు చేసుకుంటూ విద్యార్థి దశ నుంచే దేశం పట్ల భక్తి భావం పెంపొందించుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి.వి.ఎస్.ఎస్. సోమయాజులు అన్నారు. నగరంలోని మిసెస్ ఏవిఎన్ కళాశాల ఆవరణలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా సోమవారం హాజరయ్యారు. తొలుత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఆయన విద్యార్థునుద్దేశించి మాట్లాడారు. ఏవిఎన్ కళాశాలకు దేశంలో విశిష్టమైన చరిత్ర ఉందని, ఇక్కడ చదువుకున్న విద్యార్థులు దేశ, విదేశాల్లో ఉన్నతమైన స్థానాల్లో ఉన్నారన్నారు. కష్టపడి చదవడం కంటే ఇష్టపడి చదవడం వల్లనే ప్రయోజనం చేకూరుతుందని సోమయాజులు అన్నారు. పోటీ ప్రపంచంలో రాణించేందుకు ప్రతిభే కొలమానమని ఆయన పేర్కొన్నారు. తన తండ్రి డి.వి.సుబ్బారావు సుప్రసిద్ధ న్యాయవాదిగా, నగర మేయర్‌గా సేవలందించారన్నారు. కళాశాల కరస్పాండెంట్, వైస్ చైర్మన్ ఎ.వి.అదీ భానోజీరావు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకొని 76 ఏడాదిలోకి అడుగు పెట్టడం ప్రతి పౌరుడికి ఆనందంగా ఉందని, దేశంలో ప్రతి ఇంట ఆజాదీకా అమృత్ మహోత్సవాలు నిర్వహించుకోవడమే ఇందుకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. న్యాయరంగంలో విలువలతో కూడిన వ్యక్తిగా ఉంటూ విశాఖవాసి సోమయాజులు హైకోర్టు న్యాయమూర్తిగా ఎదిగారని, విద్యార్థుల్లో స్ఫూర్తినింపేందుకు రావడం తమకెంతో ఆనందగా ఉందన్నారు. కళాశాల ఇన్ చార్జి ప్రిన్సిపాల్

మొజాడ సింహాద్రినాయుడు కళావాల ప్రగతి నివేదికను చదివి వినిపించారు. భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కల్చరల్ కమిటీ ఇన్చార్జి పైడి రజని, ఏవిఎన్ కళాశాల పూర్వ అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, లెక్చరర్లు స్వరాజ్యలక్ష్మి, లావణ్య, కృష్ణకుమారి, ఎస్.ఎస్.శ్రీనివాస్, పుల్లారావు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# 75 వసంతాల స్వతంత్ర వేడుకలలో మనం భాగస్వాములు కావడం అదృష్టం



గోపాలపట్నం (విజయభాను న్యూస్): గోపాలపట్నంలోని పవన్ రెసిడెన్సీ అపార్ట్మెంట్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.93వ వార్డ్ కార్పొరేటర్ రాపర్తి కన్నా ముఖ్య అతిథిగా హాజరై 75 వ సంవత్సరం వేడుకలలో మనం భాగస్వాములు కావడం మన అదృష్టం అనీ అందరూ దేశ సౌభాగ్యానికి కృషి చేయాలని కోరారు. ఈ వేడుకల్లో అపార్ట్మెంట్ వాసులు అందరూ ఐకమత్యంగా పాల్గొన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో పిల్లలకి వివిధ ఆటలు,పాటలు, వ్రాత పోటీలు నిర్వహించారు.విజేతలకు బహుమతులు అందజేశారు.

# 5వ వార్డ్ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గున్న కార్పొరేటర్ హేమలత



మధురవాడ (విజయభాను న్యూస్) : 75వ స్వతంత్రదినోత్సవం సందర్భంగా మహా విశాఖ 5వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో 5వ వార్డు కార్పొరేటర్ మొల్లిహేమలత చేతుమీదుగా జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ మహనీయుల త్యాగల ఫలితంగా నేడు మనం స్వేచ్ఛ వాయువులను పీల్చగలుగుతున్నామని, స్వతంత్ర జీవనాన్ని గడపగలుగుతున్నామని పలువురు దేశం కోసం పోరాడిన మహనీయులను కొనియాడారు. మనం స్వతంత్రంగా,స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామంటే అది ఎందరో స్వతంత్ర పోరాటయోధుల త్యాగఫలం అని అన్నారు, అనంతరం స్వతంత్రనగర్ పార్క్ లోని ఓపెన్ జిమ్ ను ప్రారంభించారు. ఈసందర్భంగా స్థానిక మహిళలు కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి సీనియర్ నాయకులు,రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మొల్లిలక్ష్మణరావు మాట్లాడుతూ అనేక మంది మహనీయలు ప్రాణ త్యాగం చేసారని, రెండు శతాబ్దాలకు పైగా బ్రిటిష్ పాలన నుంచి, బానిస సంకెళ్ల నుంచి విముక్తి కలిగించారని అని అన్నారు. కార్యక్రమంలో,నమ్మిశ్రీను, ఈగలరవి, ఈయ్యపునాయుడు, జోగేశ్వరపాత్రో,కొత్తాలశ్రీను, బొడ్డేపల్లిరంగా,కర్మోజు గోవిందరావు, వైకుంఠరావు నారాయణరావు,దాలిమదొర, ఓలేటిశ్రావణ్, మొకర రవి, మాధవరావు,గృహలక్ష్మి, భాస్కరరావు, ఈగలకిరణ్, ఇమ్మందిరాజు, తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## ఎందరో మహానుభావుల పోరాటం, త్యాగ ఫలితమే దేశ స్వాతంత్ర్యం



వివరించారు.

రానున్న 25 ఏళ్లకు విజన్ 2047 లక్ష్యాలపై ప్రత్యేకమైన విజన్‌తో ప్రభుత్వాలు పని చేయాలని చేసిన సూచనలను ప్రజలతో పంచుకున్నారు.

- రానున్న 25 ఏళ్లకు ప్రభుత్వాలు విజన్ తయారు చేసుకోవాలి. సమస్యలు, సవాళ్లపై ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి.
- విలువలతో కూడిన సమాజాన్ని స్థాపించాలి. ఆర్థిక అసమానతలు లేని సమాజాన్ని నిర్మించాలి.
- బలమైన యువశక్తి ఉన్న దేశం భారత్. కాబట్టి యువతకు ఎక్కువ అవకాశాలు కల్పించాలి. దేశంలో సంపద సృష్టి జరగాలి. ఆ సంపదను పేద ప్రజలకు పంచాలి.
- రైతుల కోసం ప్రత్యేకమైన విధానాలు రూపొందించాలి. 75 ఏళ్ల తరువాత కూడా రైతు ఆత్మహత్యలు దేశానికి గౌరవం కాదు.
- విద్య, ఆరోగ్యం అందరికీ చేరువ కావాలి. దేశ నిర్మాణంలో ఇది ఎంతో కీలకం.
- మహిళా సాధికారతకు ప్రణాళికలు అమలు చేయాల్సిన అవసరం ఉంది.
- దేశంలో నదుల అనుసంధానం ప్రారంభం కావాలి. ఏపీలో గోదావరి, కృష్ణా నదుల అనుసంధానం చేశాం. కరవు రహిత దేశం కోసం నదుల అనుసంధానం జరగాలి. - అవినీతి లేని పాలనను అందించాలి. సాంకేతికత ద్వారా అవినీతిని అంతం చేయాలి. - రానున్న 25 ఏళ్లలో అగ్ర దేశంగా భారత్ అవతరించడానికి ప్రణాళికలు రచించాలి. అన్ని అర్హతలు, వనరులు ఉన్న మన దేశం ప్రపంచంలో నంబర్ 1 కావాలి.
- ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా ఒక సంకల్పంతో, ప్రణాళికతో పని చేసి దీన్ని సుసాధ్యం చేసేలా తోడ్పాటు అందించాలి.

# స్వాతంత్ర పోరాటం మహోన్నతం... ప్రపంచంతో పోటీపడి ప్రగతి సాధన




చెప్పారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో సీఎం త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. "పింగళి వెంకయ్య రూపొందించిన జెండా కోట్లాది మంది భారతీయుల గుండె. ఈ ఏడాది భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలను జరుపుకొంటున్న సమయం. మన స్వాతంత్ర్య పోరాటం మహోన్నతమైనది. ఈ 75 ఏళ్లలో దేశం తిరుగులేని విజయాలు సాధించింది. స్వాతంత్ర్యం నాటికి 18 శాతం వ్యవసాయ భూమికి నీరందిస్తే.. ప్రస్తుతం అది 9 శాతానికి చేరింది. ప్రపంచ ఫార్మా రంగంలో ఇవాళ దేశం మూడో స్థానంలో ఉంది. దేశం దిగుమతుల నుంచి ఎగుమతులకు వేగంగా అడుగులు వేసింది. ప్రపంచంతో పోటీపడి గణనీయంగా అభివృద్ధి సాధిస్తున్నాం. ఆహారధాన్యాల లోటును అధిగమించి ముందడుగు వేశాం. 150 దేశాలకు ఆహారధాన్యాలను ఎగుమతి చేయగలుగుతున్నాం.

**ఎన్నికల వరకే రాజకీయాలు.. ఆ తర్వాత అంతా మనవారే**

మంత్రిమండలి నుంచి గ్రామస్థాయి వరకూ సామాజిక న్యాయం తీసుకొచ్చాం. పాలనలో సౌలభ్యం కోసం 26 జిల్లాలు చేశాం. కొద్దిమందికే ప్రయోజనం కల్పించేలా కాకుండా.. వ్యవస్థనే మార్చేలా నిర్ణయాలు తీసుకున్నాం. ఎన్నికల వరకే రాజకీయాలు.. అధికారంలోకి వచ్చాక అంతా మనవారే. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పౌర సేవలు అందిస్తున్నాం. ఎలాంటి లంచాలు, వివక్ష లేకుండా డీబీటీ ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరుస్తున్నాం. మహిళలకు సామాజిక, రాజకీయ నియామకాల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నాం. 21 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చాం. విద్యారంగంపై రూ.53వేల కోట్లు ఖర్చు చేశాం. 4 ఓడరేవులు, 9 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేస్తున్నాం. తెల్లవారకముందే ఎలాంటి లంచం లేకుండా లబ్ధిదారులకు పింఛన్ అందిస్తున్నాం. ఇప్పుడు కరెంట్ లేని ఇళ్లు ఒక్క శాతంలోపే ఉన్నాయి. మన సమాజంలోనే సామాజిక స్వతంత్ర పోరాటాలు చాలా ఉన్నాయి. ఆ పోరాటాలు, తిరుగుబాట్లు మాట్లాడకపోయినా దాగని సత్యాలు. ఇవన్నీ నిండు మనసుతో దిద్దుకోవాల్సిన దిద్దుబాట్లు. ఇలాంటి సమాధానాల అన్వేషణే మా ప్రభుత్వం మూడేళ్ల పాలన" అని జగన్ చెప్పారు.

# అనుమానాలను పటాపంచలు చేస్తూ భారత్ నిలిచి గెలిచింది



స్వాతంత్ర్య దినోత్సవం జరుగుతోంది. ఈ అమృత మహోత్సవ వేళ భారతీయులందరికీ శుభాకాంక్షలు తెలుపుకొంటున్నాను. అమృత మహోత్సవాల వేళ కొత్త దశ, దిశ ఏర్పాటు చేసుకోవాలి. త్యాగధనుల బలిదానాలను స్మరించుకునే అదృష్టం కలిగింది. దేశ నలుమూలలా ఎంతోమంది వీరులను స్మరించుకునే రోజు ఇది. జీవితాలనే త్యాగం చేసిన వారి ప్రేరణతో నవ్యదిశలో పయనించాలి. మన ముందున్న మార్గం కఠినమైనది. ప్రతి లక్ష్యాన్ని సకాలంలో సాధించాల్సిన బాధ్యత మనపై ఉంది. ఈ 75 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నాం. వందల ఏళ్ల బానిసత్వంలో భారతీయతకు భంగం కలిగింది. బానిసత్వంలో భారతీయత భావన గాయపడింది. ఎన్నో అనుమానాలను పటాపంచలు చేస్తూ భారత్ నిలిచి గెలిచింది. ప్రపంచ యవనికపై దేశం తనదైన ముద్ర వేసింది.

**ప్రజాస్వామ్య దేశాలకు భారత్ మార్గదర్శి..**

అభివృద్ధి చెందిన ప్రపంచదేశాల సరసన భారత్‌ను నిలబెడదాం. స్వచ్ఛ భారత్, ఇంటింటికీ విద్యుత్ సాధన అంత తేలిక కాదు. లక్ష్యాలను వేగంగా చేరుకునేలా భారత్ ముందడుగు వేస్తోంది. యువశక్తిలో దాగి ఉన్న సామర్థ్యాలను వెలికితీయాలి. ఎంతోమంది యువత స్టార్టప్‌లతో ముందుకొస్తున్నారు. మన మూలాలు బలంగా ఉంటే ఎంత ఎత్తుకైనా ఎదగగలం. పర్యావరణ పరిరక్షణ కూడా అభివృద్ధిలో భాగమే. ప్రకృతితో ముడిపడిన అభివృద్ధిని ప్రపంచానికి చూపించాలి. నిలబడదనుకున్న భారత ప్రజాస్వామ్యం ప్రపంచానికి ఆదర్శం. ప్రజాస్వామ్య దేశాలకు భారత్ మార్గదర్శిగా నిలిచింది. మహాత్ముని ఆశయాలకు.. భారతీయులందరి ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్నాం. దేశ ప్రగతిని పరుగులు పెట్టించేందుకు ప్రతి పౌరుడు సిద్ధంగా ఉన్నాడు.

**వచ్చే 25 ఏళ్లు అత్యంత ప్రధానమైనవి**

కేంద్రం, రాష్ట్రాలు ప్రజల ఆశల సాకారమే లక్ష్యంగా పనిచేయాలి. ప్రతిక్షణం కలిసి పనిచేయాల్సిన సమయం ఆసన్నమైంది. భారత ప్రజానీకం నవచేతనతో ముందడుగు వేస్తోంది. ప్రపంచ దేశాల సరసన నిలబడేందుకు సమష్టి కృషిచేయాలి. దేశం నలుమూలలా అభివృద్ధి కాంక్ష రగిలిపోతోంది. భారత్ ఇవాళ సగర్వంగా తలెత్తుకుని నిలబడింది. ప్రపంచమంతా మన వైపు చూస్తోంది. ప్రపంచ ఆకాంక్షల సాకారానికి భారత్ సిద్ధంగా ఉంది. రాజకీయ సుస్థిరత వల్ల ప్రయోజనాలను భారత్ ప్రపంచానికి చూపింది. వచ్చే 25 ఏళ్ల అమృతకాలం మనకు అత్యంత ప్రధానమైనది. సంపూర్ణ అభివృద్ధి మనముందున్న అతిపెద్ద సవాల్. మనలో దాగిఉన్న బానిస మనస్తత్వాన్ని తుదముట్టించాలి. సర్వ స్వతంత్ర ప్రజాస్వామ్యంగా మనం నిలబడాలి" అని మోదీ పిలుపునిచ్చారు.



# విహానిక... కీర్తి పతాక

దేవరాపల్లి,(విజయభాను న్యూస్) :
ఉవ్వెత్తున ఎగరాలి మువ్వన్నెల జెండా
దేశభక్తి విరియాలి ప్రతి హృదయం నిండా
ఆ సేతు హిమాచలం అందివ్వాలి అండ
స్వాతంత్ర్య భారతి మెడలో వజ్రోత్సవ
దండహర్ ఘర్ తిరంగా నిర్వహిద్దాం ఘనంగా
అంటూ...

దేవరాపల్లి కి చెందిన గాలి వెంకి నాయుడు కుమార్తె విహానిక జాతీయ జెండాను చేతబట్టి మురిసిన ఈ దృశ్యం అందరినీ ఆకట్టుకుంది.

# వాడవాడలా ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



సబ్బవరం (విజయభాను న్యూస్) : అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం లోని 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహించారు. మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలోనూ, తహసీల్దార్ కార్యాలయంలోనూ పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవం అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు పూర్తవడంతో ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించి త్యాగమూర్తుల త్యాగాలను గుర్తు చేసుకుంటున్నామన్నారు. అలాగే మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో సి.ఐ, పి.రంగనాధం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అలాగే పలు విద్యా సంస్థల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. స్థానిక జాగృతి స్వచ్ఛంద సంస్థలో సంస్థ అధ్యక్షులు కోట్ని అమ్మతల్లి నాయుడు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.జాగృతి ఎం.డి, కె. సుజాత స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని ఇచ్చారు.అలాగే మండలంలోని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో హై కోర్టు జస్టిస్ కె. మన్మధరావు జాతీయ పతాకాన్ని ఎగురవేసి, న్యాయ విద్యార్థులకు తన సందేశాన్ని అందించారు.అలాగే బి టి ఆర్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో 75 అడుగుల జాతీయ జెండాను ఎగురవేస్తూ జోడుగుళ్ళు నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి. సత్యనారాయణ,ఎంపీడీఓ రమేష్ నాయుడు, ఎ. ఒ, షేక్ బాబురావు, పలువురు మండల శాఖాధికారులు ఎంపీపీ బోకం సూర్యకుమారి రామునాయుడు, జెడ్ పి వైస్ చైర్మన్ తుంపాల అప్పారావు,వైసీపీ నేతలు కోటాన రాము, వనం అచ్చంనాయుడు,కాపుశెట్టి శేషుబాబు, పల్ల కృష్ణ, పలువురు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.




# అరకులోయలో ఘనంగా 75వ స్వాతంత్ర్య వేడుకలు

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ (విజయభాను న్యూస్) మండల కేంద్రంలోని కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా 75 వ స్వాతంత్ర వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అరుకు సభ సభ్యులు పాల్గుణ జెండాను ఎగరవేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎందరో మహానుభావులు ప్రాణత్యాగం తో ఈరోజు స్వతంత్ర వేడుకలు ఘనంగా ఆనందదాయకంగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కడప వేణుగోపాల్ డిప్యూటీ తాసిల్దార్ దున్ను రెవెన్యూ ఇన్స్పెక్టర్ అర్జున్ సత్యనారాయణ వి ఆర్ వో లు పాల్గొన్నారు గన్నెల సచివాలయ కార్యాలయాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా నూతన భవనాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన సచి వాలయంలో సిబ్బంది అందుబాటులో ఉండి అందించాలని ఈ సందర్భంగా సూచించారు కొజ్జా వార్డ్ మెంబర్స్ వైస్ సర్పంచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా పరవాడ ఠాణాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకులు

## జెండాను ఆవిష్కరించిన సిఐ పెదిరెడ్ల






పరవాడ (విజయభాను న్యూస్) : అమరవీరుల ఆశయ సాధనకు దేశ ప్రజలు కంకణబద్ధులుగా నిలవాలానీ పరవాడ సిఐ పెదిరెడ్ల ఈశ్వరావుపిలుపునిచ్చారు. పరవాడ పోలీస్ స్టేషన్ ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమానికి పరవాడ సిఐ పెదిరెడ్ల ఈశ్వరావు హజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, ఈ సందర్భంగా అయన మాట్లడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి నేటికి 75 ఏళ్లు పూర్తిచేసుకుని 76వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్న వేళ పరవాడ మండల ప్రజలందరికీ సిఐ పెదిరెడ్ల ఈశ్వరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లడుతూ స్వాతంత్ర్య సాధనలో ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగం చేసారు అన్నారు. మహాత్మా గాంధీ, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్, చంద్రశేఖర్ ఆజాద్, జవహార్ లాల్ నెహ్రూ,
సర్దార్ వల్లభాయ్ పటేల్, ఝాన్సీ లక్ష్మీబాయి, అల్లూరి సీతారామరాజు, లాల్ బహదూర్ శాస్త్రి, బాల గంగాధర్ తిలక్ లాంటి ప్రముఖులు చేసిన పోరాటం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. దేశం కోసం తమ జీవితాలను బలిదానం చేసిన ఎందరో మహాను భావు లకు నివాళులు అర్పి స్తున్నట్టు తెలిపారు.ఆ త్యాగధనుల త్యాగాల ఫలితంగానే నేడు మనమంతా స్వేచ్ఛావాయువులు పీలుస్తున్నామనీ అటువంటి వారిని నిరంతరం మన మదిలో నిలుపుకోవాలని పరవాడ సిఐ పెదిరెడ్ల ఈశ్వరావువిజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ జి.తేజేశ్వరావు, ఎ ఎస్ ఐ లు మరియు స్టేషన్ సిబ్బంది తథితర్లు పాల్గోన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : 75 వ స్వాతంత్ర్యదినోత్సవం పురస్కరించుకుని స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీవో భాస్కర్ రెడ్డి, జీ వి ఎం సీ భీమిలి జోనల్ కార్యాలయము లో జోనల్ కమీషనర్ ఎస్.వెంకట రమణ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయములో సభ్ రిజిస్టర్ వి తులసి దాస్, ఎం పి డి ఓ కార్యాలయములో పి వెంకట రమణ , భీమిలీ పోలీస్ స్టేషన్లో సి ఐ కె లక్ష్మణ మూర్తి లు జెండాలు ఎగురవేశారు. విద్యార్థిని విద్యార్థులకు చాక్లెట్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో అర్డి వో కార్యాలయం సిబ్బంది తహసీల్దార్ కె వేణు గోపాల్ , జోనల్ కార్యాలయము సిబ్బంది, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం హెడ్ క్లర్క్ ఆర్ శ్రీనివాసరావు, లోవరాజు, ఎంపి డి ఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్పంచ్ విమలానాయుడు ఆధ్వర్యంలో జాతీయ జెండాతో ర్యాలీ



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : అచ్యుతాపురం సర్పంచ్ కూండ్రపు విమలా నాయుడు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన అచ్యుతాపురంలో 500 అడుగుల జాతీయ జెండాతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. సోమవారం అచ్యుత కాలేజీ నుండి నాలుగు రోడ్ల కూడలి మీదుగా మండల కార్యాలయం వరకు 500 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నేటి యువత దేశభక్తితో పాటు స్వాతంత్ర్య పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రశాంతి విద్యాసంస్థల చైర్మన్ ధర్మారెడ్డి ప్రసాద్, అచ్యుత కాలేజీ కరస్పాండెంట్ శేషు, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మండల ఇంజనీరింగ్ అధికారి సమరెడ్డి మాణిక్యంకి రాష్ట్రస్తాయి పురష్కారం


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ
పंचायती राज
76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు - 2022
ఉత్తమ సేవా ప్రశంసా పత్రము
శ్రీ. ఎస్.మాణిక్యం, మండల ఇంజనీరింగ్ అధికారి,
యం.పి.పి.అనంతగిరి, అల్లూరి సీతారామరాజు జిల్లా.
అంకిత భావంతో విధి నిర్వహణ మరియు విశిష్టసేవ చేసినందుకు తేది.15-08-2022 న 76వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఈ ప్రశంసాపత్రం ప్రదానము చేయడమైనది.
ప్రిన్సిపల్ సెక్రటరీ
పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అమరావతి
ఇంజనీర్ ఇన్ ఛీఫ్
పంచాయితీరాజ్, ఇంజనీరింగ్ విభాగము
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అమరావతి

అనంతగిరి, విజయభాను, న్యూస్ : నిరంతరం విధుల్లో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఒక సివిల్ ఇంజినీర్ గా అంకితభావంతో విధి నిర్వహణ మరియు విసిష్ట సేవ ల%శీ%ధించిన అనంతగిరి మండల ఇంజనీరింగ్ అధికారి సమరెడ్డి మాణిక్యం నకు 76 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పంచాయతీ రాజ్ మరియు గ్రామినాభివృద్ధి విభాగం రాష్ట్రస్తాయి ప్రశంస పత్రాన్ని అందజేశారు.

# భీంపోలు సచివాలయంలో ఘనంగా స్వాతంత్రం దినోత్సవ వేడుకలు



అనంతగిరి (విజయభాను న్యూస్) : భీంపోలు సచివాలయం నందు జాతీయ జెండాను ఎగురావేసి సెల్యూట్ చేసిన సర్పంచ్, భీమాలమ్మ ఉప సర్పంచ్, మామిడి అప్పలకొండ, సచివాలయం సిబ్బంది, మాజీ సర్పంచ్ లు,. జన్ని చిన్నయ్య వార్డుమెంబెర్స్ ఉపాధ్యాయులు, పిల్లలు గ్రామ పెద్దలు అందరు కలిసి 75వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది, ఈకార్యక్రమంలో,వ్యక్తలు మహానుభావుల త్యాగ పలితా లను కొనియాడారు,

# ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

ఆనందపురం : విజయభాను న్యూస్ : ఎంతో మంది మహాను భావులు చేసిన త్యాగాల ఫలితమే నేడు మనం జరుపుకుంటున్న స్వాతంత్ర దినోత్సవమని వేములవలస ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. అనండపుతం పాఠశాలలో ఆయన విద్యా కమిటీ చైర్మన్ చందక లక్ష్మి తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ భారతదేశం భారతీయ ప్రజల పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండాలన్నారు.ఈ సందర్భంగా ఆయన పిల్లలకు స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం స్వర్ణలత, కే సుభాషిని, అంగన్వాడీ టీచర్ నదియా, వడ్ల భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సోమవారం మన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మరియు వార్డు ప్రెసిడెంట్ 38వ వార్డు సంకాబత్తుల సన్యాసిరావు గాంధీ బొమ్మ యూత్ లీడర్స్ శ్యామ్ సురేష్ భరత్ సరిపెల్లి అరుణ మహిళా ప్రెసిడెంట్ బూతు ప్రెసిడెంట్ రాజు ఫిషింగ్ హార్బర్ యూనియన్ లీడర్ బరికొండ బాబు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు హాజరైనారు.

# 1000 అడుగుల జాతీయ జెండా తో ర్యాలీ

భీమునిపట్నం (విజయభాను న్యూస్ : 75 సంవత్సరాలు పూర్తి చేసుకొని 76వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గ శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశానుసారం భీమిలి అవంతి క్యాంప్ కార్యాలయం నుండి భీమిలి ఆర్ డి ఓ ఆఫీస్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు భీమిలి నియోజకవర్గ వై..సి.పి ఇన్ ఛార్జ్ ముత్తంశెట్టి మహేష్ ఆధ్వర్యంలో 1000.అడుగుల జాతీయ జెండా తో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో ఆర్ డి ఓ భాస్కర్ రెడ్డి, తహసీల్దార్ కె.వేణుగోపాల్ తదితర అధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వై.సి.పి విద్యార్థి విభాగం, యువజన విభాగం, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.



# మాకవరపాలెం గ్రామ సచివాయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

మాకవరపాలెం (విజయభాను న్యూస్): మాకవరపాలెం గ్రామ సచివాలయంలో సోమవారం 75వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అల్లంపల్లి శిరీష. ఉపసర్పంచ్ లాలం రాములు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమలో పంచాయతీ కార్యదర్శి సుదర్శన్, రుత్తల శేషుకుమార్, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ పెద్దలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## ఆవు-పులి కథ అందరికీ తెలిసిందే...

'కర్షక వీరుల కాయం నిండా/ కాలువగట్టే ఘర్మజలానికి/ ఘర్మజలానికి/ ధర్మజలానికి/ ఘర్మజలానికి ఖరీదు లేదోయ్' అని మహాకవి శ్రీశ్రీ చెప్పిన దానిలో 'ధర్మజల'మనేది అమ్మ పాలకూ వర్తించే గొప్ప పదం. తల్లిప్రేమకు సాటి మరేదీ రాదు. తల్లిపాలకు మరే ప్రత్యామ్నాయమూ లేదు. తల్లి పాల ప్రాధాన్యతను తెలిపే ఆవు-పులి కథ అందరికీ తెలిసిందే. అడవికి మేతకెళ్లిన ఆవు... ఓ పులికి చిక్కుతుంది. చంపేస్తానని హూంకరిస్తుంది. అలాంటి ప్రాణాపాయ స్థితిలోనూ ఆవుకు తన బుజ్జి దూడ గుర్తొస్తుంది. తల్లి మనసు తల్లడిల్లుతుంది. బిడ్డకు చివరిసారిగా పాలిచ్చి వస్తానని పులిని బతిమాలుతుంది. ఆ ఆవు చివరి కోరిక తన బిడ్డకు పాలివ్వడమే. దీన్నే భోజరాజీయంలో 'మునుమును బుట్టి నాకు నొక ముద్దుల పట్టి, యతండు పుటియే/ డెనిమిది నాళ్ళపాటిగలడింతియ, పూరియు మేయ నేరడే/ జని, కడుపార జనుడిపి చయ్యన వచ్చెద, నన్ను బోయిర/ మ్మని సుకృతంబు గట్టి కొన వన్న దయాగుణ ముల్లసిల్ల గన్' అని వర్ణించాడు కవి. అమ్మ ప్రేమకూ... అమ్మ పాలకూ జాతి భేదాల్లేవు. అన్ని జీవుల్లోనూ తల్లి తల్లే. అది శునకమైనా, వరాహమైనా, గోవైనా... ఏ జంతువైనా తన బిడ్డకు ఎంతో ఆప్యాయంగా పాలిస్తూ తన్మయత్వం చెందుతాయి.

తల్లి పాలు... కల్తీ లేనివి, కల్తీ చేయలేనివి. నవమాసాలు గర్భంలో ఉన్న బిడ్డతో ప్రేమ బంధాన్ని మరింత బలోపేతం చేసేవి. ఉద్యోగ అవసరాలు, అనారోగ్యం వంటి కారణాలతో కొందరు తల్లులు బిడ్డలకు పోతపాలు పడుతుంటారు. ఈ అవసరాన్ని కూడా సొమ్ము చేసుకునే ప్రబుద్ధులు... స్వచ్ఛమైన పాలను కల్తీ చేస్తున్న ఘటనలు కోకొల్లలు. పాలు కరువై... పొంగునీళ్లతో పసి కడుపు నింపే తల్లులకూ ఈ దేశంలో కొదవ లేదు. 70 కోట్ల మంది పేద ప్రజలున్న ఈ దేశంలో, మూడు పూటలా తినేందుకు సరైన ఆహారం కూడా లేక అర్ధాకలి జీవితాలు గడుపుతున్నారు. పౌష్టికాహార లోపంతో లక్షలాది బిడ్డలు అనారోగ్యం పాలవుతున్నారు. మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా పసిబిడ్డలు తాగే పాలపై కూడా జిఎస్టీ విధించిన ఘనత మోడీ ప్రభుత్వానిది. 'బిడ్డల పాలకై / బిచ్చమెత్తు దేశంలో/ రాళ్లకు పాలిచ్చు/ కథ నశించునదెన్నడో' అంటాడు కరుణానిధి. తల్లిపాలు తాగని నవజాత శిశువులు డయేరియా వ్యాధిన పడే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి. డబ్బా పాలతో ఇన్‌ఫెక్షన్ ఎక్కువగా... ఎదుగుదల తక్కువగా ఉంటుంది. అప్పుడే పుట్టిన బిడ్డకు తప్పనిసరిగా ముర్రుపాలు పట్టించాలి. ఆ పాలలో శక్తివంతమైన యాంటీబాడీలు ఉంటాయి. ఇవి బిడ్డకు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇన్ఫెక్షన్లతో పోరాడే శక్తినిస్తాయి. ముర్రుపాలు బిడ్డకు మొదటి వ్యాధి నిరోధక టీకా అని చెప్పొచ్చు. అలాంటి బలమైన తల్లిపాలు సరిపోక, భారతదేశంలో ఏటా లక్షమంది శిశువులు చనిపోతున్నట్లు ఐక్యరాజ్య సమితి లెక్క కట్టింది. 'ప్రేమను రంగరించి శిశు ప్రాణము నిల్పగ చాలినంతగా' పాలు అమ్మల దగ్గర లేకపోవడం ఒక కారణం.

తల్లిపాలను, కన్నీళ్లను కూడా కల్తీ చేసే కార్పొరేట్ వ్యాపార సంస్కృతికి పాలుతాగే బిడ్డలు బలవుతున్నారు. అనారోగ్యం పాలవుతున్నారు. కల్తీ పాలను అరికట్టాల్సిన ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తల్లి పాల విశిష్టతను తెలిపేందుకు ప్రపంచ వ్యాప్తంగా ప్రతియేటా ఆగస్టు మొదటి వారంలో 'తల్లిపాల వారోత్సవాలు' నిర్వహిస్తున్నారు. పిల్లలకు తల్లిపాలు ఇవ్వకుంటే భవిష్యత్‌లో అనేక ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం వుందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. నవజాత శిశువుకు తల్లిపాలు అమృత తుల్యం. ప్రకృతి ప్రసాదించిన అత్యుత్తమ పౌష్టికాహారం తల్లిపాలే. నెలలు నిండకుండా పుట్టి ఎన్ఐసియులో ఉన్న పిల్లలకు పీడియాట్రిక్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో మిల్క్ బ్యాంకులు ఉన్నాయి. పాలు దానం చేయాలనుకునే తల్లులు ఈ మిల్క్ బ్యాంకులకు దానం చేయవచ్చు. 'పసివగ్గు తొలి ఆరుమాసాలూ సంపూర్ణంగా తల్లిపాలమీదే ఆధారపడే క్షీరద' అని ఆయుర్వేదం చెబుతోంది. 'డబ్బా పాలు వద్దు- తల్లి పాలే ముద్దు' అనే నినాదం నలుదిక్కులా మార్మోగాలి. అప్పుడే మహాకవి జాషువా పేర్కొన్నట్లు 'అక్షయంబులైన మాతక్షీర మధురధార/ లన్నంబుగా తెచ్చుకున్న అతిథి'కి ఆహారం, ఆరోగ్యం దక్కుతుంది. అమ్మపాలే మిసిమి ప్రాయంలోనూ, ముదిమి వయసులోనూ సంజీవని.

# స్వాతంత్ర పోరాట యోధుల త్యాగాలు మరువలేనివి

### - అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



మాధవధార (విజయభాను న్యూస్): అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్ రావు చేతుల మీదుగా జాతీయపతాకాన్ని ఎగురవేయడం జరిగినది. ఈ సందర్భంగా రామ్మోహనరావు తన సందేశంలో స్వాతంత్ర పోరాటం యొక్క విశిష్టత, పోరాటయోధుల త్యాగాలను గురించి వివరించారు, నేటి సమాజంలో మానవ హక్కుల పరిరక్షణ వాటి ఆవశ్యకత అలాగే హక్కుల కార్యకర్తలుగా మనందరి బాధ్యతలను గుర్తు చేశారు. తదనంతరం జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణను మానవ హక్కుల దినోత్సవం డిసెంబర్ 10వ తారీఖున చేయవలసిన కార్యక్రమం గురించి చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ సనపల రవీంద్ర భరత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా మరియు మహిళ యువజన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవకు పురస్కారం

### - రెవిన్యూ ఇన్స్పెక్టర్ సనపల చైతన్య కు ఉత్తమ పురష్కారం



మాధవధార(విజయభాను న్యూస్) : ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా యంత్రంగం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన మహారాణి పేట తహసీల్దార్ కార్యాలయం రెవిన్యూ ఇన్స్పెక్టర్ సనపల చైతన్య కు జిల్లా ఇంచార్జ్ మంత్రి,రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని,జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున్,జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ పురష్కారం అందజేశారు.ఈ సందర్బంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సనపల చైతన్యను జిల్లా అధికార యంత్రాంగం అభినందించారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయం లో 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**విశాఖపట్నం** : జిల్లా కలెక్టర్ కార్యాలయం లో 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ జెండాను ఎగరు వేసి జెండాకు గౌరవ వందనం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులతో ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ కలెక్టరేట్ నుండి పోలీసు పేరేడ్ గ్రౌండు వరకు కొనసాగింది. జిల్లా కలక్టర్ కార్యాలయ ఆవరణలో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాధన్, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, ఆర్.డి.ఓ హుస్సేన్ సాహెబ్, పరిపాలనాధికారి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు కలక్టర్ బంగ్లాలో జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేసారు.

### కుల, మత ప్రస్తావన లేని రాజకీయాలు


# దేశానికి కావాలి..

అదే సెక్యులరిజమన్నారు. కేవలం ఓట్లు కోసం మత రాజకీయాలు చేయడం సరైంది కాదన్నారు. దేశానికి వెన్నెముక భారతీయ సంస్కృతి.. ఓట్లు వస్తయో లేదో తెలియదు కానీ వాస్తవాలు మాత్రమే తాను మాట్లాడతానన్నారు. మతాల ప్రస్తావ-నలేని రాజకీయం జనసేన లక్ష్యమని, రామతీర్థం ఘటనలో ఖండిచాం తప్ప.. రెచ్చ గొట్టలేదన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం మత ప్రస్తావన తీసుకొచ్చే వారిని, తప్పులు చేసే వారిని జన సైనికులు, నేతలు ముక్త కంఠంతో ఖండించాలని సూచించారు. జనసేన పార్టీని మరొక పార్టీకి కుదవ పెడుతుందని సీఎం జగన్ మాట్లాడారని పవన్ అన్నారు. తాను సోషలిస్ట్ భావాలతో పెరిగిన వాడినని, కులాల గురించి తనకు అప్పట్లో తెలిసేది కాదన్నారు. ఒక కులాన్ని వర్గ శత్రువుగా భావించడం సరికాదని చెప్పానని, కులాలను ఆపాదించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. తనకు దగ్గరైన వ్యక్తి ఆనంద్ సాయి అని, యాదాద్రికి ఆర్కిటెక్ట్‌గా ఉన్నపుడే అతను బీసీ అని తెలిసిందన్నారు. ఒక్క కులం చూసుకుని రాజకీయం చేసి ఉంటే జనసేనకు 40 సీట్లు వచ్చి ఉండేవన్నారు. వైసీపీ నేతలు వాళ్ల భావాలను తమపై రుద్దడం సరికాదన్నారు. జనసేన అధికారంలోకి వస్తే వ్యవస్థల్ని బలోపేతం చేస్తుందన్నారు.

వైసీపీ నేతలు ఢిల్లీ వెళ్లి ఏం చేస్తారో తనకు బాగా తెలుసునని పవన్ కల్యాణ్ అన్నారు. మభ్యపెట్టే రాజకీయాలపై ప్రజల్లో మార్పు రాకపోతే ఏం చేయలేమన్నారు. చొక్కా పట్టుకుని అడిగే విధానం ప్రజల్లో రావాలన్నారు. ప్రజలకు అధికారులు జవాబుదారీ కావాలి.. వైసీపీ నేతలకు కాదన్నారు. ఇప్పుడు కేసులు పెడితే భవిష్యత్‌లో మీపైకూడా కేసులుంటాయన్నారు. బరితెగించిన వైసీపీ ఎమ్మెల్యేలకు ప్రజలే బుద్ధి చెప్తారని పవన్ అన్నారు.

# పవిత్ర లింగాలు... పంచారామాలు..!


సంకీర్తన



శివకేశవులకి భేదం లేదు. శివుడే విష్ణువు, విష్ణువే శివుడు. శివుడు ఎక్కడ ఉంటాడో విష్ణువు అక్కడే ఉంటాడు. విష్ణువు ఉన్నచోటే శివుడూ కొలువవుతాడు. శివకేశవుల్లోని ఆ ఏకత్వాన్ని తెలిపే పవిత్ర క్షేత్రాలే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెలసిన పంచారామాలు...

'శివాయ విష్ణురూపాయ శివరూపాయ విష్ణవే
శివస్య హృదయం విష్ణుర్విర్ణోశ్చ హృదయం శివః'... అంటే, శివుని రూపమే విష్ణువు. విష్ణువు రూపమే శివుడు. శివుడి గుండెల్లో కొలువైనది విష్ణువే. విష్ణువు హృదయమే శివుడి ఆవాసం... అన్న అర్థాన్ని చాటే ఈ శ్లోకం యజుర్వేదంలోనిది. పంచారామాలుగా మనం పిలిచే ఆ ఐదు క్షేత్రాల్లోనూ కొలువున్నది శివుడే. క్షేత్రపాలకుడు విష్ణువు. పైగా ఆ శివలింగాలన్నీ ఒకే లింగం నుంచి ఉద్భవించినవే. తారకాసురుడు పరమశివభక్తుడు. తపస్సు చేసి శివుడి ప్రాణలింగాన్ని వరంగా పొందిన గర్వంతో దేవలోకంపైకి దండెత్తి, ఇంద్రుణ్ణి ఓడిస్తాడు. దాంతో దేవతలంతా తారకాసురుణ్ణి సంహరించమని ఆ శ్రీమహావిష్ణువుని కోరగా, ఆ శ్రీహరి 'తారకుడు శివభక్తుడు. శివుడి ప్రాణలింగాన్ని పొందినవాడు. నేను వధించలేను. శివుణ్నే ఆశ్రయించండి' అని చెప్పాడు. అప్పుడు దేవతలు శివుణ్ణి శరణు కోరగా 'నా ప్రియభక్తుడైన తారకుణ్ణి నేను చంపలేను. మిమ్మల్నీ కాదనలేను. కుమారస్వామి వధిస్తాడు' అని చెబుతాడు. అంతట ఆ షణ్ముకుడు దేవసేనకు సారథ్యం వహించి తారకుడితో యుద్ధం చేశాడు. శక్తి ఆయుధంతో ఎన్నిసార్లు ఆ అసురుడి శరీరాన్ని ముక్కలుగా చేసినా మళ్లీ అతుక్కుపోతున్నాయి. ఏం చేయాలో తెలియని స్థితిలో ఉన్న కుమారస్వామికి శివుడు ప్రత్యక్షమై, 'కుమారా ఆందోళన చెందకు. తారకుడి కంఠంలో నా ప్రాణలింగం ఉన్నంతవరకూ అతను చనిపోడు. దాన్ని ముక్కలుచేయాలి' అని చెబుతాడు. అప్పుడు కుమారస్వామి ఆగ్నేయాస్త్రంతో ఆ లింగాన్ని ఐదు ముక్కలు చేయగా అవి కృష్ణా, గోదావరీ తీరాల్లో పడ్డాయి. ఓంకార నాదంతో అవి మళ్లీ ఏకమవబోతుండగా విష్ణుమూర్తి ఆదేశం మేరకు పడ్డ చోటే ఆ లింగ శకలాలను దేవతలు వెంటనే ప్రతిష్ఠించి ఆలయాలు నిర్మించారన్నది పౌరాణిక కథనం. అవే ద్రాక్షారామం, అమరారామం, క్షీరారామం, సోమారామం, కుమారారామాలు.

క్షీరారామం! క్షీర రామలింగేశ్వర స్వామిగా పూజలందుకుంటోన్న ఈ క్షేత్రం పశ్చిమగోదావరిజిల్లాలోని పాలకొల్లులో ఉంది. పంచారామాల్లోని మిగిలిన నాలుగు క్షేత్రాల్లో లింగశకలాలను దేవతలు ఒకేసారి ప్రతిష్ఠించగా, క్షీరారామంలో మాత్రం త్రేతాయుగంలో రాముడు ప్రతిష్ఠించాడట. ఇక్కడి శివలింగం రెండున్నర అడుగుల ఎత్తులో తెల్లగా ఉంటుంది. అందుకే దీనికా పేరు. ఉత్తరాయణ, దక్షిణాయన ప్రారంభంలో ఉదయంవేళలో సూర్యకిరణాలు గోపురం రెండో అంతస్తు నుంచి లింగంమీద పడతాయి. గర్భగుడిలోని మూలవిరాట్టును నలువైపులా ఉన్న కిటికీలనుంచి చూడవచ్చు. తొమ్మిదో శతాబ్దంనాటి చాళుక్యులే ఈ ఆలయాన్నీ కట్టించినట్లు చెబుతారు. 120 అడుగుల ఎత్తులో తొమ్మిది అంతస్తుల్లో నిర్మించిన గోపురం ఈ ఆలయ ప్రత్యేకత. ఆలయ క్షేత్రపాలకుడు జనార్ధనుడు. ఇక్కడ ఒక్కరోజు ఉంటే ఏడాదిపాటు కాశీలో ఉన్న పుణ్యం దక్కుతుందట. సూర్యభగవానుడు, సప్తమాతృక, పార్వతీదేవి, బ్రహ్మ, సరస్వతి, కనకదుర్గ, కాలభైరవ, నటరాజు, దత్తాత్రేయ... ఇలా పలు దేవతలూ కొలువయ్యారిక్కడ. ఏలూరుకి సుమారు 110 కి.మీ.దూరంలో ఉందీ ఆలయం.



# అంబరాన్నంటిన స్వాతంత్ర దినోత్సవ సంబరాలు

**- వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు**
**- ఆకట్టుకున్న పలు సాంస్కృతిక, పిరమిడ్ విన్యాసాలు**
**- ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు**



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : 75 సంవత్సరాల స్వాతంత్ర్య అమృత దినోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వాడవాడలా జాతీయ జెండాలు రెపరెపలాడాయి. ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలు, మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. పలుచోట్ల దేశ భక్తిని చాటుకునే విధంగా పలు సంస్కృతిక పిరమిడ్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, ఎంపీడీవో సి.హెచ్ సుబ్బలక్ష్మి,తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎం. లక్ష్మి, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారిణి సంధ్య, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ పి. సింహాచలం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ఎంపీపీ రాజేశ్వరి, జడ్పిటిసి కర్రీ సత్యం, దేవరాపల్లి మేజర్ పంచాయతీ వద్ద సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ మాలిబాబు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలుర విద్యాలయం వద్ద తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఉల్లి శ్రీను, ఇన్చార్జి ప్రిన్సిపల్ విక్టర్ పాల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

తెనుగుపూడిలో కర్రీ గుర్రన్న చెరువు వద్ద అమృత సరోవర్ కార్యక్రమంలో భాగంగా అధికారులు,ప్రజా ప్రతినిధులు జండా పండగను నిర్వహించి, చెరువుగట్టు కు ఇరువైపులా మొక్కలు నాటారు. అంతకుముందు గ్రామం నుంచి చెరువు వరకు భారీ జాతీయ జెండాను ప్రదర్శించారు. దేవరాపల్లి యూత్ ఆధ్వర్యంలో గ్రామ పురవీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సి.హెచ్ రవీంద్రబాబు,ఉపాధి హామీ పథకం ఏపీఓ డీ.చంద్రకళ, వైయస్సార్ క్రాంతి పథం ఏపీ ఎం ఎస్. ప్రభాకర్ రావు, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కె. వి రమణ, మండల అధ్యక్షులు కొరుప్రోలు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 75 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్): ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం 75 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు పూర్ణ మార్కెట్ దుర్గమ్మ గుడి దగ్గర ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డ్ కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు హాజరయ్యి జాతీయ పతాక ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. అలాగే మాజీ కార్పొరేటర్ ఆలేటి హేమలత మరియు సంఘం అదనపు ప్రధాన కార్యదర్శి కోటా రమేష్ మహాత్మా గాంధీ జి అంబేద్కర్ గల చిత్రపటాలకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతోమంది త్యాగఫలమే ఈనాటి స్వతంత్ర ఫలమని సుమారు 200 సంవత్సరాలు మనల్ని బానిసలు చేసి మన దేశాన్ని పరిపాలించిన తెల్లదొరలను తరిమికొట్టిన రోజు వారందరి త్యాగఫలమే ఈ స్వతంత్ర భారతం అని వారిని అనుక్షణం స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నేటి తరానికి వారందరి జీవిత చరిత్రలు ఆదర్శంగా నిలుస్తాయని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కమిటీ కార్యదర్శి పి.సత్యనారాయణ చారి రాష్ట్ర ఆర్వేయింగ్ సెక్రటరీ కే అప్పల నరసింహ తూర్పు వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ చిరంజీవి బి లక్ష్మి వై గణేష్ ఈశ్వరరావు ఈ రాజు రమణమ్మ బి గోవింద్ కరి రాము బి రమేష్ కే గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# ఏమ్ వి ఆర్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు



అనకాపల్లి, విజయభాను న్యూస్ : జిల్లా కేంద్రమైన అనకా పల్లిలో ప్రముఖ వాణిజ్యవేత్త, సంఘ సేవకులు, ముత్యాల వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో 75వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. కిలోమీటర్ పొడవునా చేసిన జాతీయ జెండా పురవీధులలో ఎం వి ఆర్ సారథ్యంలో వెళుతుంటే చూసిన ప్రతి ఒక్కరికి దేశభక్తితో ఒళ్లు పులకరించింది . ఎం.వి ఆర్ స్వగృహం నుండి బయలు దేరిన ర్యాలీ రింగ్ రోడ్డు వరకు సాగింది. విద్యార్థిని విద్యార్థులు మేరా భారత్ మహాన్, అంటు ఆ త్రివర్ణ పతాకాన్ని పట్టుకొని నడుస్తుంటే చూడడానికి రెండు కళ్ళు చాలలేదు. ఇంతటి మహొన్నత కార్యక్రమాన్ని చేపట్టిన ఎంవిఆర్ పై అనకాపల్లి వాసులు ప్రశంసల జల్లు కురిపించారు. ఏమ్.వి ఆర్ ముందుగా అనకాపల్లి జెఎంజె స్కూల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి నేటి బాలలే రేపటి పౌరులని విద్యతోనే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు.

మహనీయుల త్యాగ ఫలితాన్ని అనుభవిస్తున్న మనమంతా స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్నామని తెలిపారు. ఆ మహనీయు లను నిత్యం స్మరించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.ఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.




స్వాతంత్ర దినోత్సవ వజ్రోత్సవం వేడుకలలో భాగంగా బిఆర్టీ కోలనీలో డిఆర్క్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ ఆద్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రిటైర్డ్ నేవీ నారాయణరావు హాజరై జెండా ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో డిఆర్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పీలా సంతోష్, పీల భారతి, రత్నాల ప్రకాశరావు, పిఈశ్వరరావు, తాతారావు, విద్యార్థులు పాల్గొన్నారు.




**స్థానిక బాలభాను విద్యాలయంలో 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ గెస్ట్ బిర్‌కె.రాజు, కరస్పాండెంట్, డైరెక్టర్స్ వి.పార్వతి, యుబి సి.హెచ్.వర్మ తదితరులు పాల్గొన్నారు.**



# ఎందరో సమరయోధుల పోరాట ఫలితమే భారతదేశ స్వాతంత్ర్యం

## ఘనంగా 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



అల్లూరి జిల్లా. విజయభాను.పాడేరు. : హుకుంపేట మండలం కొట్నపల్లి పంచాయితి పరిధిలో గల పెదగరువు గ్రామంలో ఏర్పాటు చేసిన 75వ భారతదేశ స్వాతంత్ర్యం వేడుకలలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆనందరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటానికి నిలువెత్తు రూపం జాతీయ జెండానని పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ జెండా భారతీయుల గుండె అని భారత స్వాతంత్ర్యం కోసం యావత్ దేశ ప్రజలు కుల మత వర్గ పేద ధనిక అనే భేదాలు లేకుండా అందరూ కలిసి కట్టుగా బ్రిటీషు పరాయి పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేయడం మనకు ఎంతో స్ఫూర్తిదాయకమని ఎందరో సమరయోధుల పోరాట ఫలితమే భారతదేశ స్వాతంత్ర్యమని ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి భారత స్వాతంత్ర్యన్ని సాధించారని అహించే ఆయుధంగా సత్యమే సాదానంగా సాగిన శాంతియుత పోరాటం గిరిజన ప్రాంతం నుండి అల్లూరి సీతారామరాజు, కొమరం భీం మల్లు దొర, మర్రి కామయ్య,గంగంటం దొర వంటి స్వాతంత్ర్య సమరయోధులు స్వాతంత్ర్యం కోసం పోరాడటం మనకు ఎంతో గర్వకారణమని ప్రతి ఒక్కరూ భారత స్వాతంత్ర్య సాధించడానికి పోరాడిన స్వాతంత్ర్య పోరాట సమరయోధులను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని బ్రిటీషు వారి పరాయి పాలనకు విసిగి పోయి బ్రిటీషు వారి నుండి విముక్తి పొందాడానికి ఎందరు మహానుభావుల ఫలితమే మన భారతదేశ స్వాతంత్ర్యమని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొర్ర తులసీరావు, మండల జనరల్ సెక్రటరీ సూర్యకాంతం,రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు,మాజీ జి సి సి చైర్మన్ శెట్టి లక్ష్మణుడు,కొట్నపల్లి మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవరావు, మండల తెలుగు యువత అధ్యక్షుడు పల్టసింగి కామేశ్వరరావు,వార్డు మెంబర్ వెంకట్,మాజీ ఎంపిటీసీ పాండోయి లక్ష్మయ్య,టీడిపి సీనియర్ నాయకులు కొండలరావు, చక్రపాణి,నారాయణ మూర్తి,ఆనందరావు,చంద్రమణి నాయుడు, సుబ్బారావు, కామేష్ ,హరి,చరణ్ నాయుడు తదితరులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్షేమ పాలన సీఎం జగన్‌తోనే సాధ్యం

## నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్



మాకవరపాలెం (విజయభాను న్యూస్): సంక్షేమ పాలన సీఎం జగన్‌తోనే సాధ్యమని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. మాకవరపాలెం మండలం బూరుగుపాలెం పంచాయితీ రామరాయుడుపాలెం గ్రామం లో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి పార్టీలు చూడకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో 95 శాతం హామీలు నెరవేర్చామన్నారు. పథకాలు పొందుతున్న లబ్ధిదారులకు ముఖ్యమంత్రికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రుత్తల సత్యనారయణ, జెడ్పీటీసీ పెట్ల సత్యవేణి, మండల పార్టీ అధ్యక్షులు రుత్తల వాసు, నాయకులు పెట్ల భద్రాచలం, మండల వైసిపి అధికార ప్రతినిధి భీమిరెడ్డి గోవిందరావు, బడ్డు గోవిందరావు, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

## 29 వ వార్డులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ ఉరికిటి నారాయణ రావు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : 75వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో 29 వ వార్డులో జరిగిన పలు కార్యక్రమాల్లో కార్పొరేటర్ ఉరికిటి నారాయణరావు ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండా ఎగరవేశారు ప్రకాశరావు పేటలో గల మున్సిపల్ హైస్కూల్లో ముఖ్య అతిథిగా బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతం రాజు సుధాకర్ హాజరై జాతీయ పతాకం ఎగరవేసి అనంతరం మాట్లాడుతూ స్వాతంత్రం సాధించేందుకు దేశ నాయకులు చేసిన త్యాగాలు వెలకట్టలేనివి అని కొనియాడారు ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడితూ రాబోయే కాలంలో ప్రపంచంలో భారతదేశం చాలా బలమైన శక్తిగా ఎదుగుతుందని తెలియజేశారు. ఈ భారతదేశంలో భారత పౌరులుగా పుట్టడం మనం చేసుకున్న పూర్వజన్మ సుకృతం అని తెలిపారు ఉపాధ్యా యులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థు లను బావి భారత పౌరులుగా తీర్చి దిద్దాలని ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు స్థానిక 29 వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తూరు గ్రామ సచివాలయంలో ఘనంగా 75వ స్వాతంత్ర దినోత్సవం వేడుక

అనంతగిరి,విజయభాను న్యూస్ : అనంతగిరి"మం"కొత్తూరు గ్రామ సచివాలయంలో ఘనంగా 75 వ స్వాతంత్ర దినోత్సవం వేడుక, ఇందులో భాగంగా కొత్తూరు సర్పంచ్ "గా "సార సీతయ్య గారు ముఖ్యతిధులుగా హాజరయ్యారు. ఈ నేపథ్యంలో,నాయకులు(ఎస్ టీ సెల్ కార్యదర్శి)"గా" గంగాధర్ వాయిస్ సర్పంచ్) "గాలి నరేంద్ర ,(ఎంపీటీసీ) మూతిబోయిన సన్యాసిరావు గారు,(సచివాలయం సిబ్బంది) (వైఎస్‌ర్‌సిపి. నాయకులు)టి డి పి. నాయకులు)అంగన్వాడీ బృందం)(ఆశ వర్కర్స్ బృందం తదితరులు ఏకమై, కలసి కట్టుగా జాతీయ జెండాను ఆవిష్కరణ చేసారు. జెండా ఆవిష్కరణ అనంతరం.(సర్పంచ్ గారు, మరియు,పంచాయతీ కార్యదర్శి )ఆదర్యంలో "డా"అంబేద్కర్ విగ్రహాన్ని, విగ్రహాధాత (శ్రీమతి)కపాటి అన్నపూర్ణ, రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసారు. షెడ్డు, వేదిక నిర్మాణానికీ సర్పంచ్ కార్యదర్శి ఆర్థిక సహాయం చేసారు. ఈ కార్యక్రమాన్ని( గ్రామ పంచాయతీ కార్యదర్శి)చిల్ల శ్రీనివాస్ రెడ్డి గారు, బాధ్యత వహించి విజయవంతం చేసారు.



# గాజువాకలో ఇంటింట త్రివర్ణ శోభితం

**-స్వాతంత్ర సమరయోధులకు ఘన నివాళి**
**-దేశాభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలి**
**-విశాఖ ఎం పి సత్యన్నారాయణరాయణ**



గాజువాక (విజయభాను న్యూస్ ): నియోజకవర్గంలో ప్రతీ ఇంట జాతీయ పతాకం రెపరెపలాడింది ఆజాద్ కా అమృత్ మహోత్సవంలో భాగంగా 75వ స్వాతంత్రయ దినోత్సవం సంబరాలు ఘనంగా నిర్వహించారు. కులమతాలకు, పార్టీలకు అతీతంగా ప్రభుత్వ ,ప్రైవేట్ పరిశ్రమలలో, కార్యాలయాల్లో , పాఠశాలలో , పోలీస్టేషన్ లలో అత్యంత వైభవంగా వేడుకలను నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం చేసారు. దేశభక్తుల , స్వాతంత్ర సమరయోధుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి వారి త్యాగాలను కొనియాడుతూ ఘన నివాళులు అర్పించారు. పౌరులందరు పాల్గొని భారత మాతాకీ జై అంటూ నినాదాలు చేసి ఒకరినొకరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ప్రతివార్డులలో సోమవారం జరిగిన ఈ వేడుకలలో విశాఖ పార్లమెంటు సభ్యులు ఎం.వీ.వీ .సత్యన్నారాయణ, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి లు ముఖ్య



అతిధులుగా పాల్గొని స్వాతంత్ర్య వేడుకల ఔన్నత్యాన్ని తెలిపారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహానీయులను దేశం ఎన్నటికీ మరువదని అన్నారు. వారి అడుగుజాడలలో నడవాలని , వారి ఆశయసాధనకు యువత నడుంబిగించాలని , దేశాభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గాజువాక జోన్ 6జెడ్ సి సింహాచలం , పోలీస్ శాఖ అధికారులు , సిబ్బంది , ఉపాధ్యాయులు , పరిశ్రమల అధికారులు , ప్రభుత్వ అధికారులు , న్యాయమూర్తులు , న్యాయవాదులు , విద్యార్థులు , యువత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గాజువాక జిల్లా పరిషత్ హైస్కూల్ లో ......పాఠశాలలో 75వ స్వాతంత్రయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరణ చేసి వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎం వి వి సత్యనారాయణ పాల్గొని స్వాతంత్రయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎం పి నిధులుతో నిర్మాణం అయిన డైనింగ్ హాల్ ప్రారంభోత్సవం చేసారు . ఈ కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల.నాగిరెడ్డి, నియోజకవర్గం వైకాపా కన్వీనర్ తిప్పల దేవన్ రెడ్డి , డీసీఎంఎస్ చైర్మన్ పల్లాచిన్నతల్లి హైస్కూల్ హెచ్ ఎం అరున్ కుమార్ ఉపాధ్యాయులు, 67వ వార్డు నాయుకులు,కార్యకర్తలు,ప్రజలు రావలసిందిగా పాల్గొన్నారు.




**72వ వార్డ్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.**

72వ వార్డులో ........ఆజాదీ క అమృత్ మహోత్సవ్76 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా 72వ వార్డ్ చిన్న గంట్యాడ లో గల వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం లొ స్వాతంత్ర దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు . 72వ వార్డు ఇన్చార్జ్ సిరట్ల శ్రీనివాస్(వాసు) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో గాజువాక వైకాపా ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని జాతీయ జండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మన దేశ సైనికులు అప్పలనాయుడు , వసంత రావు ని సన్మానించడం జరిగింది. ప్రముఖ సినీ నటులు ప్రసన్న కుమార్ బైక్ ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వురుకూటి అప్పారావు, రమణారెడ్డి, రాజాన వెంకట్రావు, వాసవి నాయుడు, రామిరెడ్డి, మధుసూదన్, కుమార్ సాయి, జానకమ్మ, నిర్మల, గాయత్రి, అండిబోయిన లక్ష్మి, ధనలక్ష్మి, పూడి శాంతి, ఆదిలక్ష్మి, విజయ, నాగమణి, శత్రుఙ్జుడు, అనుపమ, రమేశ్, శివానీ, విసు, భవాని, పద్మ, జయలక్ష్మి, నాగమణి

తదితరులు పాల్గొన్నారు.

భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో ర్యాలీ ......కొత్త గాజువాక నుండి పాత గాజువాక వరకు హైస్కూల్ రోడ్డును కలుపుతూ 5 కిలోమీటర్ల ర్యాలీ

జీవీఎంసీ 67వ వార్డు సాయిరాం నగర్, గాజువాక, విశాఖపట్నం లో గల స్వామి విద్యానికేతన్ హై స్కూల్ లో ఆజాద్గా అమృత మహోత్సవం కార్యక్రమాల్లో భాగంగా స్వామి విద్యానికేతన్ స్కూల్ నుండి 5 కిలోమీటర్లు ర్యాలీని 67వ వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు ప్రారంభించారు.

స్కూల్ ఆవరణంలో నిర్వహించిన వేడుకల్లో జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి.లక్ష్మణ స్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ఈ సభలో స్కాట్ డిస్ట్రిక్ట్ ఆర్గనైజింగ్ కమిషనర్ ఎస్వీ రమణ మాట్లాడుతూ గాంధీ జి సత్యం,అహింస అనే వాటిని ఆయుధాలుగా చేసుకొని స్వాతంత్రం సాధించారని చెప్పారు. జాతీయ పతాకాలు ధరించి, జాతీయ జెండాలు పట్టుకొని స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను కీర్తిస్తూ గాంధీజీ చిత్రపటం పట్టుకొని విద్యార్థులంతా భారత్ మాతాకీ జై, అంటూ అయామ్ ప్రౌడ్ టు బి ఎన్ ఇండియన్, వన్ ఫ్లాగ్ - వన్ లాండ్, వన్ హార్ట్ - వన్ హ్యాండ్ అంటూ కొత్త గాజువాక నుండి పాత గాజువాక వరకు హై స్కూల్ రోడ్డు మీదుగా శంకర నగర్, సాయిరాం నగర్, మారుతి నగర్ అశోక్ నగర్ కలుపుతూ ర్యాలీని ఐదు కిలోమీటర్ల పాటు దూరం కొనసాగింది.



ఈ ర్యాలీలో సుమారు 42 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్, 20 మంది కబ్స్ అండ్ బుల్బుల్స్ , స్కౌట్ టీచర్లు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునులు డి.లక్ష్మణ్ రావు, ఇన్చార్జ్ పద్మావతి , గైడ్ టీచర్ సూర్య కుమారి , లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

87వ వార్డు వై.యస్.ఆర్.సి.పి ఇంచార్జ్ కార్యాలయం లో, 75వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

87వ వార్డు వై.యస్.ఆర్.సి.పి ఇంచార్జ్ కోమటి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కోమటి శ్రీనివాస రావు మాట్లాడుతూ ఈ రోజు మనం అనుభవిస్తున్న స్వాతంత్రం ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలితమని, స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో దేశభివృద్ధికి, దేశ సమగ్రతకు అందరూ కృషి చేయాలనీ కోరారు. ప్రపంచంలో అధికంగా యువ శక్తి ఉన్న దేశం మనది, మనకున్న మానవ వనరులతో భారత దేశాన్ని ప్రపంచంలో అగ్రదేశంగా అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్నేటి రమణ, వడ్లపూడి ఈశ్వరావు,బెల్లంకొండ తిలకరాజు,వంద్రాసి వెంకట రావు, కాండ్రేగుల అప్పలనాయుడు,కోమటి రమాదేవి,వంద్రాసీ సన్యాసిరావు, జెర్రిపోతుల ఈశ్వరావు, కోనేటి పారిపల్లి, దాసరి అప్పారావు, శీరపు నాగరాజు, ప్రగడ గోవిందా రాజు, సారిపల్లి దేవుడు, బొడ్డ సూరిబాబు,గెద్దాడ చిన్న అప్పన్న,గెద్దాడ గోవింద్, కొప్పుల రమేష్, వర్రె రాజు, నాయుడు బాబు,వుడా నానాజీ, చూపే శ్రీను, ద్వారపూడి బ్రహ్మం, కెల్లా అప్పలరాజు, దొడ్డి కనకరాజు, భాస్కరాజు,గోలగాని సోమినాయుడు, దేవర తాతారావు,జొన్నకూటి విజయ్ కుమార్, రామరావు, శీరపు కనకరాజు, ప్రగడ ప్రసాద్, కాండ్రేగుల కృష్ణ,కాండ్రేగుల అప్పా రావు, బడుగు రామలక్ష్మి,సబ్బవరపు పార్వతి, మజ్జి పుషకుమారి, గాలి రవణమ్మ, కర్ణం పెంటారావు, లక్ష్మి, కొయ్య రమేష్ రెడ్డి, దిమ్మల శివప్రసాద్, పావాడ శ్రీనివాస్,మింది రాజు, ముప్పిని రాజకుమార్,చట్టి రాము,వేముల వెంకన్న, కాండ్రేగుల లక్ష్మి, రాజు,చిన్నబాబు, సన్యాసిరావు, క్రాంతి, తేజ, బంధం పరదేశీ, సాంబశివరావు, రాము, వడ్డది ప్రసాస్, హరిబాబు,బలిరెడ్డి శ్రీనివాస్,అధిక సంఖ్యలో వై.యస్. ఆర్.సి.పి శ్రేణులు పాల్గొన్నారు.

# మహాత్మా మన్నించు..



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : స్వాతంత్ర పునాదులపై గాంధీ నేర్పిన సూత్రం మరిచిపోయాం. స్వాతంత్ర భారత వజ్రోత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో గాంధీ కి జరిగిన అవమానం పై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రం దేవరాపల్లిలోని రామాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహాన్ని పట్టించుకునే నాధుడే కరువయ్యారు. 75 ఏళ్ల స్వతంత్ర అమృత మహోత్సవాలు జరుపు కుంటున్న సందర్భంగా ఆయన విగ్రహాన్ని శు ద్ధిచేయడం లేదా దండ వేయడం చేయలేదు. సరి కదా మహాత్ముని విగ్రహానికి వేసిన ప్లాస్టిక్ కవర్ ముసుగు తొలగించకపోవడం బాధాకరం. భారీ జాతీయ జెండాలు చేతబట్టి గ్రామ పురవీధుల్లో ప్రదర్శనలు చేసినప్పటికీ అధికారులకు , ప్రజాప్రతినిధుల కంటికి కనీసం గాంధీజీ విగ్రహం కనిపించకపోవటం సిగ్గుచేటు న్నారు. మహనీయుల విగ్రహాలు పెట్టి కనీసం పట్టించుకోకపోవడం పట్ల పలువురు పెద్దలు విచారం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా ప్రత్తిపాడు టీడీపీ నియోజకవర్గ ఇంఛార్జి వరుపుల రాజా పుట్టినరోజు వేడుకలు




కాకినాడ (విజయభాను న్యూస్) : ప్రత్తిపాడు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇంచార్జి వరుపుల రాజా పుట్టినరోజు వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమలలో భాగంగా శంఖవరం మండలం అన్నవరం పట్టణంలో అన్నవరం తెలుగుదేశం పార్టీ కాకినాడ పార్లమెంట్ మెయిన్ కమిటీ కార్యదర్శి సరమర్ల మధుబాబు మాట్లాడుతూ వరుపుల రాజా మంచి సామజిక సేవా తత్పరుడు, అనేకమంది పేద ప్రజల సంక్షేమం కోసం అనేక సేవా కార్యక్రమాలు చేసి, నియోజకవర్గం ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేశారని, ఆయనను 2024లో ప్రజలు శాసనసభ్యునిగా చేసుకోవడానికి సిద్ధంగా వున్నారని కొనియాడారు, అయితే ఆయనను అధికార పార్టీ తప్పుడు కేసులతో నియోజకవర్గ ప్రజలకు దూరం చేయాలనీ చూసినా, ఆయనను ప్రజల హృదయాలనుండి దూరం చేయలేరని ఉద్ఘటించారు, ఈ కార్యక్రమం లో కాకినాడ పార్లమెంట్ లీగల్ సెల్ కార్యదర్శి రాయి శ్రీనివాస్, టి న్ టి యూ సి ఉపాధ్యక్షుడు అమలాపురం సత్తిబాబు, వాణిజ్య విభాగాం నాయకులు కడుపుకట్ల కృష్ణ, పల్లా గోవింద్, వరహాలు, తాడి సింహాచలం, పండుగ శ్రీనివాస్, బత్తుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్‌లో జెండా ఆవిష్కరణ



అనకాపల్లి (విజయభాను న్యూస్) : వ్యవసాయ మార్కెట్ కమిటీ, మార్కెట్ యార్డ్ నందు 75వ అజాదిక అమృత మహోత్సవంలో భాగంగా మార్కెట్ యార్డ్ లోఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించిన మార్కెట్ కమిటీ చైర్మన్, సభ్యులు. మార్కెట్ యార్డ్ ప్రధాన కార్యా లయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అధ్యక్షురాలు పలకా యశోద రవి, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలకా రవి, ఉపాధ్యక్షులు. కరక సోము నాయుడు. డైరెక్టర్లు. నీటి పల్లి లక్ష్మి, మర్రిపల్లి శోభ, బొబ్బిలి శ్యామల, ఈగల నూక రత్నం. దాడి తులసి కుమారి. బొడ్డు అచ్చిరాజు, పిట్ట అప్పలరాజు. తెరపల్లి నాగ సంతోష్ కుమార్, దాడి కుమార్ వరాహ కృష్ణ, ఒమ్మి మోది బాబు, కొణతాల విజయ్ కుమారి, గుండా రమేష్ గుప్తా, గొంతుల శివ, కార్యదర్శి డి శకుంతల, సిబ్బంది, వర్తకులు, హమాలీలు, కొలగార్లు తదిరులు పాల్గొన్నారు.

# ఘనంగా దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం లో 75వ భారత స్వాతంత్ర దినోత్సవాలు

సబ్బవరం, విజయభాను న్యూస్ : దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం లో 75 భారత స్వాతంత్ర దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గౌరవ ఆంధ్రప్రదేశ్ హై కోర్ట్ న్యాయమూర్తి కె. మన్మధరావు గారు ముఖ్య అతిధి గా హాజరైనారు. ఈ సందర్భంగా గౌరవ న్యాయమూర్తి జాతీయ జెండా ను విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రో. సూర్య ప్రకాష్ తో కలసి జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి కె.మన్మధరావు మాట్లాడుతూ పతిఒక్కరికి హక్కులతో భాద్యతలు కూడా ఉన్నాయని, ప్రతి ఒక్కరు దేశ అభ్యున్నతి కోసం పాటుపడాలని ముఖ్యంగా లా చదువుతున్న విద్యార్థుల యొక్క పాత్ర గురించి మాట్లాడుతూ, లాయరు వృత్తి అనేది ఒక గౌరవనీయమైన వృత్తి అని గౌరవ సుప్రీం కోర్ట్ అనేక మార్లు నిర్వచించిన విషయాన్ని తెలుపుతూ న్యాయ వాదన అనేది ధన సంపాదనకు కాదని దేశ సేవ కోసం ఉన్నదని అంటూ ఆనాడు అనేక మంది లాయర్లు దేశ సేవకై పాటుపడి స్వతంత్రం సాధించారని నేటి లాయర్ లు కూడా దేశం లో ని పేద బలహీన వర్గాలకు సహాయం చేయాల్సిన బాధ్యత ఉన్నదని, రేపటి లాయర్లు అయిన నేటి న్యాయ విద్యార్థులు దీనిని దృష్టిలో లో ఉంచుకుని తమ లక్ష్యాన్ని నిర్దేశించు కోవాలని తెలిపారు. లీగల్ ఎడ్యుకేషన్ అనేది నేటి పరిస్థితుల్లో ఎంతో ప్రాముఖ్యతను సంతరించున్నదని, అది మంచి పౌరులను తయారు చేయడమే కాదుకుండా మంచి విద్యా వేత్తలను, ఏంతొ ముందు చూపు గల్గిన న్యాయమూర్తులను, లాయర్ ను తయారు చేయగల్గుతుందని తెలిపారు.లాయర్ అనే వాడు ఒక సోషల్ ఇంజనీర్ అని సమాజము ను అధ్యయనం చేస్తేనే ఒక మంచి లాయర్ గా గుర్తింపు పొందగలరని తెలిపారు.న్యాయ వ్యవస్థ గురించి మాట్లాడుతూ న్యాయ వ్యవస్థ ఎంతో ఎంతో ముఖ్య మైనదని ప్రజల హక్కుల పరిరక్షణ, రాజ్యాంగ పరిరక్షణ లో అనేక మార్లు కీలక మైన తీర్పులను విలువరించినదని, న్యాయవ్యవస్థ అనేది దేశానికీ ఒక ఆశ మరియు నమ్మకం లాంటిదని, మిగతా అన్ని వ్యవస్థలలో ద్వారా న్యాయం జరగ లేనప్పుడు, ఒక్క న్యాయ వ్యవస్థ మాత్రమే వ్యక్తుల మరియు సమాజం యొక్క హక్కులలను కాపాడుతున్నదని, న్యాయ వ్యవస్థ ఎంత బలంగా ఉంటే దేశం లో న్యాయం అంత బలంగా అందుతుదని తెలిపారు.ఈ సంద ర్భంగా విశ్వవిద్యాలయ ఉపకుపతి ప్రో. సూర్య ప్రకాష్ మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వతంత్ర ఉత్సవాలలో దేశ వ్యాపితం గా ఏంతో ఘనంగా జరుపకోవడం



ఎంతో సంతోష దయాకమని 75 సంవత్సరాల అభివృద్ధి ని గూర్చి మాట్లాడుతూ భారత దేశం బాటు ఉన్న అనేక దేశాలు అభివృద్ధి చెందిన దేశాలు గా పిలువబడుతున్నాయని, కాని మన దేశం అనేక రంగాలలో అభివృద్ధి చెందిన నప్పటికి ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశం గానే పిలువబడుతున్నదని ఈ పేరు మరువలసిన అవసరం ఉన్నదని ప్రతి ఒక్కరూ దేశం తమకు ఏమిచేసిందని కాకుండా మనము దేశం కోసం ఏమి చేశామని ఆలోచించుకుని దేశ అభివృద్ధి పాటుపడాలన్నారు.

## అనంతగిరి మండలంలోని ఆజాద్ కా అమృత మహోత్సవ ఘనంగా వజ్రోత్సవ స్వాతంత్ర్య వేడుకలు



అనంతగిరి (విజయభాను న్యూస్): మండలం లో మండల పరిషత్, మండల రెవెన్యూ, పోలీస్ స్టేషన్,ఆశ్రమ పాఠశాలలు, ఎలిమెంటరీ పాఠశాలలు,ఆరోగ్య కేంద్రాలు లలో జాతీయ పతాకం ఎగురవేశారు. ముఖ్య అతిధులు గా మండల పరిషత్ అధ్యక్షురాలు శెట్టి నిలవేణి, పాల్గొని పతాక ఆవిష్కరణ చేశారు అలాగే, అనంతగిరి గర్ల్స్ వన్ పాఠశాలలో జడ్పిటిసి దీసరి గంగరాజు, అనంతగిరి సర్పంచ్ సోముల రూతు, హెచ్ఎం మల్లేశ్వరి, పాల్గొని పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఎంతో మంది త్యాగమూర్తులు కారణంగా 75 సంవత్సరాల నుంచి ఘనంగా ఈ వేడుకలు నిర్వహించు కుంటున్నామని వారి అందరికీ అందరం కలిసి జే జే లు పలుకుదామని కొనియాడారు. ఉద్యో గులు, ప్రజా ప్రతినిధులు అన్ని వర్గాలు వారి వారి విధుల ను నిస్వార్థంగా నిర్వర్తించి ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధి కి పాటుపడాలని అప్పుడే భారతదేశం ముందంజలో ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులు కు మిఠాయిలు పంపిణీ చేశారు.

# స్వాతంత్ర్య సాధనకు కృషి చేసిన ఎందరో మహానుభావులు, వారందరికీ పేరు పేరునా అభివందనాలు

## మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ

76వ స్వాతంత్ర దినోత్సవం : సోదర సోదరీమణులారా! మీ అందరికీ 76వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. నేడు మన భారతదేశం 76వ స్వాతంత్ర దినోత్సవంలో అడుగిడుతున్న సందర్భంగా భారతదేశమంతా "అజాదీ కా అమృత్ మహోత్సవ్" లో భాగంగా, వజోత్సవ వేడుకలను జరుపుకుంటోంది. ఇవి దేశానికి అమృతోత్సవాలుగా మనం భావించుకుందాం. స్వాతంత్ర సాధనకు కృషి చేసిన ఎందరో మహానుభావులు, వారందరికీ పేరు పేరునా అభివందనాలు. విశాఖ నగర వాసులందరికీ అభినందనలు తెలియజేసుకుంటున్నాను.

2021వ సంవత్సరంలో సాధించిన ప్రగతిని, లక్ష్యాలు మననం చేసుకుంటూ, లోపాలను సవరించుకొని 2022లో మరింత నూతనోత్సాహంతో విశాఖ నగర సమగ్ర ప్రగతిని నిర్దేశించుకుని లక్ష్యసాధనకు సమిష్టిగా కృషి చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన సచివాలయాల వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడం జరుగుచున్నవని తెలియపరుచు చున్నాము. జివిఎంసిలో 98 వార్డు సభ్యుల ద్వారా ప్రజలకు కల్పించవలసిన మౌళిక సదుపాయాలను, సేవలను గుర్తించి, వాటిని అందించుటకు ప్రణాళికలు చేపట్టడం జరుగుతుంది.

విశాఖ నగరంలో మంచి పర్యావరణం, ఆహ్లాదకరమైన వాతావరణం ప్రజలకు కల్పించడంలో జివిఎంసి నిత్యం కృషి చేస్తూనే ఉంది. ఆ దిశగా జూన్ 5వ తేదీ నుండి "పర్యావరణ దినోత్సవం" సందర్భంగా విశాఖ నగరంలో "సింగిల్

యూజ్ ప్లాస్టిక్" వస్తువులను జివిఎంసి నిషేధించింది. పర్యావరణ పరిరక్షణ మార్పు దిశగా ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను నిత్యం కల్పిస్తూనే ఉంది. విశాఖ నగరంలో ప్రజలు వస్త్ర సంచులను వినియోగించడం మరియు ప్రతి ఇంటిలో ఎరువును తయారు చేసుకోవడంపై నేరుగా మన భారత ప్రధాని ప్రశంసలను విశాఖపట్నం అందుకోవడం విశాఖ నగర ప్రజలకు గర్వకారణం అని తెలియజేస్తున్నాము. ఈ ప్రశంసలు నగరవాసుల సహకారంతోనే విశాఖ నగరానికి లభించాయని తెలియజేస్తున్నాము. ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా పర్యావరణ హితపరమైన వస్తువులు నగరంలో విరివిగా లభించేటట్లు, వాటిని ప్రజల వినియోగం కొరకు ఆగస్టు 13 నుండి 15వ తేదీ వరకు "ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ మేళా"ను జివిఎంసి ఆర్కే బీచ్ సమీపం నందు నిర్వహిస్తుందని తెలియజేస్తున్నాము. ఈ సదవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరుచున్నాము.

జివిఎంసి నగర అభివృద్ధిలో భాగంగా సాధారణ నిధులతో చేపట్టిన పనులు పదమూడు వేల అయిదు వందల ముప్పై ఆరు లక్షల రూపాయల వ్యయంతో తొమ్మిది వందల అయిదు పనులను చేపట్టగా, అందులో నాలుగు వందల యాభై తొమ్మిది పనులు పూర్తయ్యాయి. నూట నాలుగు పనులు పురోగతిలో ఉండగా, నూట ముప్పై ఒకటి పనులను ప్రారంభించాల్సి ఉంది. రెండు వందల పదకొండు పనులు టెండర్ దశలో ఉన్నాయి. జివిఎంసి పరిధిలో గల 98 వార్డులలో రోడ్లు, కాలువలు, కమ్యూనిటీ హాల్స్, అంగన్వాడీ సెంటర్ల పనులకు సంబంధించి పద్నాలుగు వేల ఎనిమిది వందల పదిహేను లక్షల అరవై వేల రూపాయల వ్యయంతో తొమ్మిది వందల నలభై ఎనిమిది పనులు చేపట్టగా, అందులో 54 పనులు పూర్తయినవి. 41 పనులు జరుగుచున్నవి.

మూడు వందల తొంభై నాలుగు పనులు మొదలు పెట్టవలసి ఉండగా నాలుగు వందల యాభై తొమ్మిది పనులు టెండర్ దశలో ఉన్నాయి. జివిఎంసి పరిధిలో రోడ్ల మరమ్మత్తులు POT HOLES నిమిత్తం 66 పనులకు ఎనిమిది వందల యాభై నాలుగు లక్షల రూపాయల వ్యయంతో చేపట్టగా, అందులో 51 పనులు గానూ ఎనిమిది వందల పదిహేను లక్షల రూపాయల వ్యయంతో పనులు పూర్తయినవి. 7 పనులు జరుగుచున్నవి. 8 పనులు టెండర్ దశలో ఉన్నాయి.

పార్కుల అభివృద్ధి పనులలో భాగంగా, నలభై మూడు వేల నాలుగు వందల పదహారు మొక్కలలో కొన్ని మొక్కలను ఖాళీ స్థలములో, రోడ్ల విభాగినిలలో, అవెన్యూ ప్లాంటేషన్ లో పెంచబడినవి. "గ్రీన్ విశాఖ - క్లీన్ విశాఖ" ఒక మిలియన్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా జూన్ 5వ తేదీ నుండి ఇప్పటివరకు ఒక లక్ష మొక్కలకు గానూ, యాభై రెండు వేల మొక్కలు నాటడం జరిగింది. జగనన్న హరిత నగరాలు కార్యక్రమంలో భాగంగా, కొత్త రోడ్డు సెంటర్ మీడియన్స్ లలో మొక్కలు నాటుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగింది. అవెన్యూ ప్లాంటేషన్ లో భాగంగా, భీమిలి, మధురవాడ, గాజువాక, అనకాపల్లి, పెందుర్తి జోన్లలో తొమ్మిది వేల ఒక వంద మొక్కలను నాటుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగింది. పనులు టెండర్ దశలో ఉన్నవి. 97వ వార్డులో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శంకుస్థాపన చేసిన స్విమ్మింగ్ పూల్ పని పురోగతిలో ఉన్నది. "ఆహ్లా గార్డెన్స్ - పంచతత్వ" పార్కులు మూడు పార్కులు పూర్తయినవి.

విద్యుత్ విభాగ పనులలో భాగంగా,

జివిఎంసి కౌన్సిల్ ఆమోదించిన పదిహేను వేల విద్యుత్ దీపాలలో, నాలుగు వేల నూట ఎనభై విద్యుత్ దీపాలను వివిధ వార్డులలో అమర్చగా, మిగిలినవి అమర్చవలసి ఉన్నవి. వివిధ వార్డులలో విద్యుత్తు దీపాలను అభివృద్ధి చేయుటకు ఈ సంవత్సర కాలము నందు పద్నాలుగు లక్షల నలభై ఎనిమిదివేల రూపాయల వ్యయంతో పనులు పూర్తికాగా, మిగిలినవి పురోగతిలో ఉన్నవి. వీధి దీపాల మరమ్మత్తులకు వార్డు వారీగా తొంభై లక్షల తొంభై మూడు వేల రూపాయల వ్యయంతో పనులు పురోగతిలో ఉన్నవి.

నీటి సరఫరా విభాగంలో భాగంగా, ఇరవై రెండు లక్షల తొంభై ఏడు వేల ప్రస్తుత జనాభా గల విశాఖ నగరం ఆరు వందల ఎనభై రెండు చదరపు కిలోమీటర్ విస్తీర్ణంలో వ్యాపించి ఉంది. అన్ని ప్రాంతాలకు నీటిని పంపిణీ చేసేందుకు ఎనిమిది నీటి సరఫరా జోన్లు వారీగా విభజించ బడింది. జివిఎంసి కి సంబంధించి 7 ప్రధాన నీటి వనరుల ద్వారా సుమారు మూడు వందల తొంభై అయిదు ఎం.ఎల్.డి గల త్రాగు నీటిని రోజు ప్రజలకు మరియు పారిశ్రామిక వినియోగాల కోసం సరఫరా చేయడం జరుగుతున్నది. నీటి సరఫరాకు అదనంగా 98 వార్డులలో ఎనిమిది వేల నూట డబ్బై మూడు హ్యాండ్ బోర్ వెల్స్ ఉన్నాయి. మొత్తం 8 జోన్లలో కొత్తగా రెండు వందల ఇరవై అయిదు బోరు బావులు ప్రతి పాదించబడినవి. భీమిలి, అనకాపల్లి విలీన పంచాయతీలతో సహా కొండవాలు ప్రాంతంలో త్రాగునీటిని ప్రస్తుతం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడం జరుగుచున్నది. నీటిని శుద్ధి చేయుటకు నాలుగు వందల ఎనభై తొమ్మిది ఎం.ఎల్.డి సామర్థ్యం కలిగిన 11 నీటి శుద్ధి కేంద్రాలు కలవు. నీటి సరఫరాకు సంబంధించి 8 జోన్లలో 21 కోట్ల రూపాయల వ్యయంతో కొత్తగా నీటి సరఫరా పైప్ లైన్లు పనులు జరుగుచున్నవి. మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి సంబంధించి 8 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు జరుగుచున్నవి. నీటి సరఫరా క్యాపిటల్ పనులు కింద అగనంపూడి నుండి అనకాపల్లి, నరవ వరకు, పద్మాపురం నుండి హనుమంతవాక వరకు తొంభై నాలుగు కోట్ల రూపాయల వ్యయంతో పనులకు గానూ 30 శాతం పనులు పూర్తయినవని తెలియజేయుచున్నాను.

అమృత్ ఫేజ్-1, 6%ూ ఉ% 62 పనులలో భాగంగా నీటి పైప్లైన్ వేయుటకు నూట ఇరవై అయిదు కోట్ల రూపాయల వ్యయంతో అగ్రిమెంట్ కాగా, 340 కిలోమీటర్లలో పైప్ లైన్లు పనులు పూర్తి అయినవి. ముప్పై ఏడు వేల ఆరు వందల ఎనభై నాలుగు హౌస్ సర్వీస్ కనెక్షన్లు వేయబడినవి. అమృత్ పేజ్-2 పనుల భాగంగా డబ్బై అయిదు కోట్ల పదహారు లక్షల రూపాయల వ్యయంతో అగ్రిమెంట్ కాగా, యాభై అయిదు కిలోమీటర్లు పైప్ లైన్లు వేయగా, ఏడు వేల హౌస్ సర్వీస్ కనెక్షన్లు వేయబడినవి.

భూగర్భ మురుగు నీటిపారుదల వ్యవస్థ పనుల్లో భాగంగా స్మార్ట్ సిటీ నిధులతో ప్రాజెక్టులు 2 ప్యాకేజీలలో తొమ్మిది వందల నలభై రెండు కోట్ల రూపాయల వ్యయంతో పెందుర్తి మరియు గాజువాక ఏరియా నందు భూగర్భ మురుగు నీటిపారుదల వ్యవస్థను ఏర్పాటు చేయు పురోగతిలో ఉన్నవి.

వైయస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనుల్లో భాగంగా జివిఎంసి పరిధిలో మూడు వేల రెండు వందల తొంభై ఆరు లక్షల తొంభై ఏడు వేల రూపాయల వ్యయంతో 42 వైయస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం చేపట్టడం జరిగింది. అందులో 17 పూర్తయ్యి, 8 ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్యాధికారికి అప్పగించడమైనది. 19 పనులు ముగింపు దశలో ఉన్నవి మిగిలిన ఆరు పనులుగాను మూడు పనులు పూర్తి కావలసి ఉన్నవి.



వైయస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మరమ్మత్తు పనులను రెండు వందల ఒక లక్షల రూపాయల వ్యయంతో పూర్తి చేసి జిల్లా వైద్యాధికారికి అప్పగించడమైనది.

14వ ఆర్థిక సంఘం నిదులతో, రెండు వేల నూట ముప్పై ఒకటి లక్షల రూపాయల వ్యయంతో 8 పనులు చేపట్టగా, అందులో 4 పూర్తికాగా, 4 పనులు పురోగతిలో ఉన్నవి.

15వ ఆర్థిక సంఘం నిదులతో పద్నాలుగు వేల ఆరు వందల లక్షల రూపాయల వ్యయంతో 16 పనులను చేపట్టగా, 3 పనులు పూర్తికాగా, 4 పురోగతిలో ఉన్నవి. 2 టెండర్ దశలో ఉన్నవి. 7 పనులు పూర్తి కావలసి ఉన్నవి. రూ.1975.00 లక్షల వ్యయంతో 4 గార్బేజ్ స్టేషన్లు ప్రతిపాదించబడ్డాయి అందులో భీమిలి మరియు చీమలపల్లిలో రెండు గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ల పనులు పురోగతిలో ఉన్నవి. స్థల వివాదముల కారణంగా రెండు గార్బేజ్ స్టేషన్లు పనులు తాత్కాలికముగా నిలిపివేయబడ్డాయి.

స్మార్ట్ సిటీ పనులలో భాగంగా వెయ్యి కోట్ల రూపాయల వ్యయంతో 61 స్మార్ట్ సిటీ ప్రాజెక్టు పనులు రూపొందించడం జరిగింది. వీటిలో మూడు వందల తొంభై ఒకటి లక్షల రూపాయల వ్యయంతో 49 ప్రాజెక్టు పనులు పూర్తి కాగా, మూడు వందల ఇరవై ఆరు లక్షల రూపాయల వ్యయంతో 9 ప్రాజెక్టు పనులు పురోగతిలో ఉన్నవి. ఇరవై నాలుగు కోట్ల వ్యయంతో ఒక ప్రాజెక్టు టెండర్ దశలో ఉన్నది. సిటీస్ ప్రాజెక్టు నందు 65 కోట్ల వ్యయంతో 40 స్కూల్స్ పనులు చేపట్టగా, అవి పురోగతిలో ఉన్నవి.

ఎ.డి.బి.:

స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులలో భాగంగా ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంకు (ADB) ద్వారా UCCRTF గ్రాంట్ క్రింద పద్నాలుగు కోట్ల రూపాయలతో మేఘాద్రి గెడ్డ రిజర్వాయర్ నందు 3 మెగా వాట్ల ఫ్లోటింగ్ సోలార్ PV పవర్ ప్లాంట్, 100% పని పూర్తయింది. ఈ సంవత్సరంలో 8 కోట్ల రూపాయల పనులు జరిగినవి.

UCCRTF గ్రాంట్ క్రింద ఏడు కోట్ల తొంభై మూడు లక్షల రూపాయలతో ముడసర్లోవ క్యాచ్మెంట్ ఏరియాను అభివృద్ధి చేయుట, 100% పని పూర్తయింది. ఈ సంవత్సరంలో 4



కోట్ల రూపాయల పనులు జరిగినవి.

మనబడి నాడు-నేడు ఫేజ్- II పనులలో భాగంగా నాణ్యమైన విద్య మరియు ప్రాథమిక మౌళిక సదుపాయాలను మెరుగుపరుచుటకు 79 పాఠశాలలు సిఫార్సు చేయబడినవి. అందులో 13 జివిఎంసి పాఠశాలలు, 65 జిల్లా పరిషత్ పాఠశాలలు, ఒకటి పాఠశాల విద్యా విభాగానికి చెందిన డైట్ పాఠశాల, 79 పాఠశాలలో 77 పాఠశాలలు పరిపాలన అనుమతి పొందినవి. 2 అనుమతి పొందవలసి ఉన్నవి. 69 పాఠశాలలకు రివాల్వింగ్ ఫండ్ విడుదల కాగా, ఆ పనులు పురోగతిలో ఉన్నవి.

వి.సి.ఐ.సి.డి. ప్రోగ్రాంలో భాగంగా ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంకు నిధులతో జివియంసి నందు నార్త్ వెస్ట్ సెక్టర్లో సుమారు నాలుగు లక్షల జనాభాకు 24%శ%7 నిరంతర మంచినీటి సరఫరా పనులు మూడు వందల ఎనభై అయిదు కోట్ల అరవై ఆరు లక్షల రూపాయలతో చేపట్టబడి సుమారు 70 శాతం పూర్తి కాబడినవి. మిగిలిన పనులు డిసెంబర్-2022 నాటికి పూర్తి చేయు దిశగా చర్యలు తీసుకోబడినది.

ప్రజారోగ్య విభాగ సేవలు, అభివృద్ధి పనులు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించబడిన క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) కార్యక్రమం ద్వారా అందించే సేవలలో, ముఖ్యంగా విశాఖ నగరాన్ని డస్ట్ బిన్ రహిత, చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు 100 శాతం ప్రతి ఇంటి నుండి మరియు వాణిజ్య సముదాయాల నుండి విభజించిన వ్యర్థాలను సేకరించుట, రోడ్లు, కాలువలు శుభ్రపరుచుట, వ్యర్థాల నుండి ఎరువులు తయారీ, విద్యుత్ ఉత్పాదన, రీసైకిల్ ఆఫ్ ప్లాస్టిక్ వేస్ట్, భవన నిర్మాణాలకు అవసరమైన వస్తువులు పునరుత్పాదన వంటి పనులు జరుగుచున్నవి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆన్లైన్ వేస్ట్ మేనేజ్మెంట్ వ్యవస్థ (%ూఔమీూ%) అమలును సమర్థవంతంగా నిర్వహిస్తూ, పారిశుధ్య కార్మికులకు వారి వేతనంతో పాటు అదనంగా ఆక్యుపేషనల్ హెల్త్ అలవెన్స్ (%ూనూూ%) ఆరు వేల రూపాయలను అందించడం జరుగుచున్నది.

కాపులుప్పాడలో విలువైన భూమిని బయోమైనింగ్ ద్వారా శాస్త్రీయంగా తిరిగి వినియోగంలోనికి తీసుకువచ్చేందుకు జిగ్మా (%గ×+హీూ%) సంస్థతో కలిసి పనిచేస్తూ రెండు లక్షల యాభై వేల మెట్రిక్ టన్నుల లెగసి వేస్టు గత రెండు సంవత్సరాలలో వెలికి తీసి 15 ఎకరాల భూమిని తిరిగి వినియోగంలోనికి తీసుకువచ్చేందుకు జివియంసి కృషి చేస్తుంది.

కాపులుప్పాడలో 25 ఎకరాల విస్తీర్ణంలో చెత్త నుంచి 15 మెగావాట్ ల విద్యుత్ తయారీ కేంద్రాన్ని డిసెంబర్ 2021 లో ప్రజలకు అందుబాటులోనికి తీసుకువచ్చాం. దాని ద్వారా రోజుకు పన్నెండు వందల టన్నుల చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేయడం జరుగుచున్నది. అలాగే తడి చెత్త నుంచి బయోగ్యాస్ ను ఉత్పత్తి చేసే ప్లాంట్ ను రోజుకు 20 టన్నుల సామర్థ్యంతో సమర్ధ వంతంగా వినియోగంలోనికి తీసుకువచ్చాం.

నగరంలో ఉత్పత్తి అవుతున్న పొడి చెత్త అయిన పేపర్, వివిధ ప్లాస్టిక్ వ్యర్థాలు, కార్డు బోర్డు, ఐరన్, ప్లాస్టిక్ బాటిల్స్ మరియు తిరిగి ఉపయోగించగల వస్తువులను రామ్కీ (RAMKY) మరియు రి సిటీ సంస్థల ద్వారా సేకరించి శాస్త్రీయంగా ప్రాసెస్ చేసి పర్యావరణంకు హాని లేకుండా వనరులను సమర్ధవంతంగా తిరిగి ఉపయోగించేందుకు వీలుగా పనిచేస్తున్నాం. నగరంలో ఇప్పటికే 781 కిలోమీటర్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకు న్నాం రాబోయే 2

సంవత్సరాలలో మిగిలిన 210 కిలోమీటర్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు జరుగబోతున్నాయి. నగరంలో వస్తున్న భవన వ్యర్థాలను సైతం పూర్తి శాస్త్రీయ పద్ధతిలో ప్రాసెస్ చేసేందుకు కాపులుప్పాడలో ప్రో ఎన్విరో (%ూ=ూ జుచీఎ×=ూ%) సంస్థ ద్వారా భవన వ్యర్థాల నిర్వహణ కేంద్రం ఏర్పాటు చేసి, రోబోటిక్ ఇసుక, కంకర, ఇటుక లాంటి రీసైక్లింగ్ వస్తువులు మరియు పార్కింగ్ టైల్స్ లాంటి ఉపయోగకరమైన వస్తువులను తాయారు చేస్తూ, నిర్మాణ వ్యర్థాలను తిరిగి వినియోగంలోనికి తీసుకు వస్తున్నాం.

కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా మొదలగు వ్యాధుల నివారణ కొరకు జివిఎంసి పరిధిలో యాంటీ లార్వాల్ ఆపరేషన్స్ లో ప్రతి ఇంటిని గుర్తించి, వాటిని నిర్మూలించడం జరుగుచున్నవి. ప్రతి శుక్రవారం "ఫ్రైడే - డ్రైడే"గా ప్రజలు పాటించుటకు తగు అవగాహనా కార్యక్రమాలు చేపట్టడం జరుగుచున్నవి. ఈ సంవత్సరం జనవరి నుంచి ఇప్పటివరకు 12 మలేరియా, 412 డెంగ్యూ, 13 చికున్ గున్యా కేసులు నమోదు కాగా, వాటిని నివారించుటకు తగు కార్యాచరణ, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుచున్నవి. తేదీ.07-08-2022వ నాటికి విశాఖపట్నంలో కోవిడ్ నిర్ధారణ పరీక్షలు తొమ్మిది లక్షల పంతొమ్మిది వేల ఆరు వందల డబ్బై ఎనిమిది జరుపగా, పాజిటివ్ కేసులు ఒక లక్ష ముప్పై తొమ్మిది వేల అరవై ఎనిమిది నమోదైనవి. కోవిడ్ వ్యాక్సిన్ మొదటి డోసు ఇరవై లక్షల ఎనభై అయిదు వేల ఏడు వందల ఇరవై రెండు మంది తీసుకోగా, రెండవ డోసు తీసుకున్న వారు ఇరవై ఒక లక్ష ఎనభై రెండు వేల ఆరు వందల పద్దెనిమిది ప్రికాషనరీ డోస్ తీసుకున్న వారు ఏడు లక్షల ఏడు వేల ఏడు వందల తొంభై మంది అని తెలియజేయుచున్నాను.

స్వచ్ఛ సర్వేక్షన్-2021లో జాతీయ స్థాయిలో పరిశుభ్ర నగరాల జాబితాలో 9వ స్థానం, చెత్త రహిత నగరాల జాబితాలో 3 స్టార్ స్థాయి, ఓడిఎఫ్ (వాటర్ ప్లస్ ప్లస్) సర్టిఫికెట్ ను కూడా జివిఎంసి కైవసం చేసుకుంది. అదే స్ఫూర్తితో, ప్రజల సహకారంతో, రాబోయే స్వచ్ఛ సర్వేక్షన్ లో కూడా జివిఎంసి ఉత్తమ స్థానం పొందే దిశగా నిత్యం కృషిచేస్తుందని తెలియజేయుచున్నాను.

పట్టణ సామాజిక అభివృద్ధి విభాగం (యు.సి.డి.) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాల్లో భాగంగా, ప్రజలకు మెరుగైన సేవలు పథకాలు ప్రోత్సాహకాలు అందించడం కొరకు పలు సంక్షేమ కార్యక్రమాలు వార్డు సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్ల ద్వారా జివిఎంసి అమలు జరుపుచున్నది. వాటిలో...

వైయస్సార్ పెన్షన్ కానుక పథకంలో ప్రతినెల ముప్పై ఏడు కోట్ల ముప్పై ఏడు లక్షల రూపాయలు ఒక లక్ష నలభై మూడు వేల అయిదు వందల పంతొమ్మిది పింఛను దారులకు బట్వాడా జరుగుతుంది. పేదలందరికీ ఇల్లు పథకంలో టిడ్కో ఇళ్ళు లబ్ధిదారులు ఇరవై నాలుగు వేల నూట తొంభై రెండు మంది కాగా, మొదటి విడతగా ఈ ఆగస్టులో నాలుగు వేల ఎనిమిది వందల ఎనిమిది మంది లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుంది. మిగిలిన పంతొమ్మిది వేల మూడు వందల 84 లబ్ధిదారులకు డిసెంబర్ లోగా అందజేయడం జరుగుతుంది. ఒక లక్ష ఇరవై మూడు వేల రెండు వందల యాభై రెండు మంది లబ్ధిదారులకు వన్ సెంట్ ఇండ్ల స్థలాల పట్టాలను అందచేయడమైనది.

వైయస్సార్ చేయూత పథకం కింద ఒక లక్ష పంతొమ్మిది వేల నాలుగు వందల పదిహేను మంది (మొదటి మరియు రెండవ విడత) లబ్ధిదారులకు రెండు వందల ఇరవై నాలుగు కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం అందించడమైనది.

వైయస్సార్ ఆసరా పథకం కింద ఇరవై రెండు వేల రెండు వందల ఎనభై అయిదు స్వయం సహాయక సంఘాలకు మొత్తం అయిదు వందల తొంభై అయిదు కోట్ల అరవై అయిదు లక్షల రూపాయలలో, మొదటి విడతగా 21 వేల 5 వందల 84 సంఘాలకు నూట యాభై ఆరు కోట్ల రూపాయలు అందించడమైనది.

వైయస్సార్ సున్నా వడ్డీ పథకం కింద మొత్తం 27 వేల 7 వందల 48 స్వయం సహాయక సంఘాలకు నూట పన్నెండు కోట్ల రూపాయలు విడుదల చేయడమైనది.

ప్రధానమంత్రి స్వనిది యోజన పథకం కింద 12 వేల 445 లబ్దిదారులకు పద్నాలుగు కోట్ల రూపాయలు విడుదల చేయడమైనది.

జగనన్న తోడు పథకం కింద 39 వేల 904 లబ్ధిదారులకు నలభై కోట్ల రూపాయలు అందించడమైనది. వైయస్సార్ భీమా పథకం కింద మూడు లక్షల యాభై వేల లబ్ధిదారులను అర్హులుగా గుర్తించడమైనది.

354 మంది నిరాశ్రయులు ఆశ్రయం పొందుతున్నారని తెలియపరుచున్నాము.

విద్యా విభాగం: జివిఎంసి పరిధిలో 27 ఉన్నత పాఠశాలలు, 5 ప్రాథమికోన్నత పాఠశాలలు మరియు 115 ప్రాథమిక పాఠశాలలు పనిచేయుచున్నవి. 2021-22 విద్యా సంవత్సరమునకు గానూ, 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మధురా నగర్ మరియు మల్కాపురం జివిఎంసి ఉన్నత పాఠశాల విద్యార్థులు 600 మార్కులు గాను అత్యధికంగా 583 మార్కులు సాధించగా, తదుపరి అత్యధికంగా 582 మార్కులు కప్పరాడ ఉన్నత పాఠశాల సాధించిందని సగవరంగా తెలియచేయుచున్నాము.

జగనన్న విద్యా కానుకలో భాగంగా 2022-23 విద్యా సంవత్సరం కొరకు అన్ని పాఠశాలలకు యూనిఫారంలు, పాఠ్యపుస్తకాలు, బ్యాగులు, బెల్టులు, షూస్ ప్రతి విద్యార్థికి అందజేయడం జరుగుతుంది. జగనన్న గోరు ముద్ద పథకంలో భాగంగా, విద్యార్థినీ విద్యార్థులకు పౌష్టికాహారం, గుడ్లు, చెక్కిలు, మధ్యాహ్నం భోజనంతో పాటు విద్యార్థులకు అందజేయబడుతున్నది. "అమ్మ ఒడి పథకం" కింద

జివిఎంసి పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న అర్హులైన విద్యార్థినీ విద్యార్థులందరికీ అమ్మఒడి నగదు జమ చేయబడుచున్నది. ఇంటిగ్రేటెడ్ కమ్యూనికేషన్ స్కిల్స్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ సహకారంతో 857 మంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ఆంగ్ల నైపుణ్యం పై శిక్షణ ఇవ్వడం జరిగినది.

పట్టణ ప్రణాళికా విభాగం: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణ ప్రణాళిక విభాగం ద్వారా ఆన్లైన్ బిల్డింగ్ పర్మిషన్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా 2021-22 సంవత్సరానికి గాను, ఇప్పటివరకు 6,440 బిల్డింగ్ అప్లికేషన్లు మంజూరు చేయడమైనది. జివిఎంసి కి టౌన్ ప్లానింగ్ విభాగం ద్వారా వివిధ రకాల పన్నులు రూపేణా 2021-22 సంవత్సరానికి గాను 163 కోట్ల రూపాయలు వసూలయినవి. లే-అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ద్వారా 2735 అప్లికేషన్లు నమోదు కాగా అందులో 2436 మంజూరు చేయగా, 299 మంజూరు చేయవలసి ఉన్నవి. తద్వారా నాలుగు వేల ఎనిమిది వందల అరవై అయిదు కోట్ల రూపాయలు పీనల్ ఛార్జీలుగా వసూలయినవని తెలియజేయుచున్నాము. నగరంలో రోడ్లను వెడల్పు చేయుటకు మాస్టర్ ప్లాన్ ప్రకారం 25 ప్రదేశాలలో 46.44 కిలోమీటర్ల రోడ్డు పనులు జరుగుచున్నవి. నగరంలో అక్రమ భవన నిర్మాణాలు, అదనపు అంతస్తులు, వైలేషన్స్, డివియేషన్స్, ఆక్రమణలు ఇప్పటివరకు 3521 వాటిపై చర్యలు చేపట్టి నిర్మూలించడం జరిగిందని తెలియజేయుచున్నాము.

రెవెన్యూ విభాగం: జివిఎంసి ఆర్థిక పరిపుష్టికి తగు చర్యలు నిరంతరం చేపడుతున్నాము. 2021-22 ఆర్థిక సంవత్సరమునకు గాను ఆస్తి పన్ను ద్వారా సుమారు మూడు వందల ఇరవై నాలుగు కోట్ల రూపాయలు జివిఎంసి వసూలు చేయడం జరిగినది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరమునకు 500 కోట్ల రూపాయల ఆస్తి పన్ను వసూళ్ళు లక్ష్యంగా జివిఎంసి కృషి చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంనకు ఏప్రిల్ మాసంలో ఎర్లీ బర్డ్ ఆఫర్ కింద 5 శాతం పన్నును రాయితీని ప్రకటించగా, తద్వారా పన్నిండు కోట్ల రూపాయలు మరియు 2022 సంవత్సరం జూలై నెల నాటికి నూట ఎనభై ఆరు కోట్ల రూపాయలు ఆస్తి పన్ను రూపేణా జివిఎంసి కి సమకూరిందని తెలియ చేయుచున్నాము.

క్రీడల విభాగం ద్వారా జివిఎంసి పరిధిలో నున్న స్టేడియంలో నందు ప్రతి సంవత్సరం అన్ని పాఠశాలలకు క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా విద్యార్థినీ విద్యార్థుల మానసిక ఉల్లాసాన్ని, దేహదారుఢ్యాన్ని కొరకు,

శారీరక సామర్థ్యం కొరకు వారిలో ప్రతిభను మెరుగుపరచు కార్యక్రమాలను జివిఎంసి నిర్వహిస్తుంది.జివిఎంసి ఐటీ విభాగం ద్వారా పలు సాంకేతిక కార్యక్రమాలు వార్డు కార్యదర్శులకు, ఇతర సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలను అందిస్తూ పనులను త్వరితగతిన జరిగేందుకు జివిఎంసి ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతుంది.

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రజలకు మరింత మౌళిక సదుపాయాలు, మెరుగైన సౌకర్యాలు అందించుట కొరకు నిత్యం సంక్షేమ కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు చేపడుతుంది. విశాఖ నగర అభివృద్ధికి తోడ్పాటు అందించే దిశలో, ముఖ్యంగా ప్లాస్టిక్ వస్తువుల నుండి విశాఖ నగరానికి విముక్తిని కలిగించేందుకు సహకరిస్తున్న ప్రజాప్రతినిధులకు, కౌన్సిల్ సభ్యులకు ప్రజా సంఘాలకు, నివాసిత సంక్షేమ సంఘాలకు, స్వచ్ఛ విశాఖ అంబాసిడర్లకు, సినీ ప్రముఖులకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, ఫోటోగ్రాఫర్లకు, వీడియో గ్రాఫర్లకు, మరీ ముఖ్యంగా విశాఖపట్నం నగర ప్రజలకు, విశాఖపట్నం నగరపాలక సంస్థ తరపున నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# మహనీయుల త్యాగ ఫలితం నేటి మన స్వేచ్ఛ స్వాతంత్ర్యం

## విశాఖ ఉత్తర వైసిపి కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



సీతమ్మధార (విజయభాను న్యూస్): విశాఖ ఉత్తర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆధ్వర్యంలో సోమవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ జెండాను ఎగరవేసి జెండా వందన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ నాటి మహనీయుల త్యాగ ఫలితంగా నేడు మనం స్వేచ్ఛ వాయువులను పీర్చగలుగుతున్నామని , స్వతంత్ర జీవనాన్ని గడపగలుగుతున్నామని ఆయన ఈ సందర్భంగా పలువురు మహనీయులను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు తైనాల విజయకుమార్, వి.కే.పి.సి.పీ.ఐ.ఆర్ చైర్మన్ చొక్కాకుల లక్ష్మీ వెంకట్రావు,జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ స్టాండింగ్ కమిటీ మెంబర్ సారీ పిల్లి గోవింద్,కార్పొరేటర్లు కతారి అనిల్ కుమార్ రాజు, సాడి పద్మా రెడ్డి, పెద్దిశెట్టి ఉషశ్రీ,మాజీ కార్పొరేటర్ బాక్సర్ రాజు, జి.వి రమణి,పలు కార్పొరేషన్ చైర్మన్లు డైరెక్టర్లు పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజ్‌భవన్‌లో ఎట్‌హోమ్ కార్యక్రమానికి హాజరైన సీఎం జగన్



విజయవాడ: స్వాతంత్ర్య దినోత్సవ వేళ రాజ్‌భవన్‌లో గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ ఏర్పాటు చేసిన తేనీటి విందు (ఎట్‌హోమ్) కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హాజరయ్యారు. రాజ్‌భవన్ చేరుకున్న సీఎం జగన్ దంపతులకు గవర్నర్ దంపతులు ఎదురెళ్లి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, ప్రతిపక్షనేత చంద్రబాబు, పలువురు మంత్రులు, సీఎస్ సమీర్ శర్మ, డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి, హైకోర్టు న్యాయమూర్తులు హాజరయ్యారు.

# జగనన్న కాలనీల విద్యుదీకరణకు 1200 కోట్లు

## - స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలలో ఈపీడీసీఎల్ సిఎండి కె.సంతోషరావు



విశాఖపట్నం(విజయభాను న్యూస్): ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో వినియోగదారులకు, సంస్థ అధికారులకు, ఉద్యోగులకు మరియు ఇతర సిబ్బందికి, పత్రికా ప్రతినిధులకు సిఎండి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గత నెలలో గోదావరి వరదల కారణంగా ఉభయ గోదావరి జిల్లాల్లో విద్యుత్ వ్యవస్థకు భారీ నష్టం వాటిల్లినప్పటికీ ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ,విద్యుత్ శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి ఆదేశాలకనుగుణంగా వెంటనే తగిన చర్యలు తీసుకుని వరద ప్రభావిత గ్రామాల్లో విద్యుత్తు పునరుద్ధరణ చర్యలను త్వరితగతిన పూర్తిచేసి వినియోగదారుల మన్ననలను పొందారని సంస్థ సిబ్బందిని సిఎండి ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ ఇళ్లు అందించేందుకు "నవరత్నాలు - పేదలందరికి ఇల్లు" పథకం అమలులో భాగంగా ఏపిఈపిడిసిఎల్ పరిధిలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు & పశ్చిమ గోదావరి జిల్లాల్లో మొదటిదశలో 4,642 లేఅవుట్లలో 4,72,124 ప్లాట్లకు సుమారు 1200 కోట్ల రూపాయలతో విద్యుదీకరణ చేస్తున్నామని తెలిపారు. రైతు సంక్షేమం కొరకు వైఎస్ఆర్ రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా రెండు లక్షల 66 వేల మంది రైతులకు పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేయడం జరుగుతోందని సిఎండి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకొరకు వైఎస్సార్ ఉచిత వ్యవసాయ విద్యుత్ నగదు బదిలీ పథకంలో భాగంగా రైతు జేబు నుండి ఒక్కపైసా కూడా చెల్లించనవసరం లేకుండా నెలవారి నమోదైన విద్యుత్ బిల్లు మొత్తాన్ని రైతు ఖాతాలోకి ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు.

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కొరకు మన రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్తును 100 యూనిట్ల నుంచి నెలకు 200 యూనిట్లకు పెంచడం ద్వారా 8 లక్షల 16 వేల ఎస్సీ /ఎస్టీ వినియోగదారులకు లబ్ధి పొందారని తెలిపారు. ఆక్వా రైతులకు విద్యుత్ చార్జీలను యూనిట్ కు మూడు రూపాయల ఎనభై ఐదు పైసల నుంచి రూపాయి యాభై పైసలకు తగ్గించడం ద్వారా 29,402 మంది ఆక్వా రైతులకు 503.68 కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందన్నారు.

చీఫ్ జనరల్ మేనేజర్ ఏ.వి.వి.సూర్యప్రతాప్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్ బి.రమేష్ ప్రసాద్, డైరెక్టర్ ఫైనాన్స్ డి.చంద్రం, సంస్థ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ఏ.వి.ఎల్.ప్రసన్నకుమార్, సిజిఆర్ ఎఫ్ చైర్ పర్సన్ బి.సత్యనారాయణ, సీజిఎంలు వి.విజయలలిత, జి.చిరంజీవిరావు, ఎ.వెంకటేశ్వరరావు, సి.శ్రీనివాసమూర్తి, ఎస్.మసిలామని, బి.రామచంద్రప్రసాద్, జె.శ్రీనివాసరావు, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







జిల్లా కలెక్టరు డా.ఎ.మల్లిఖార్జున, నగర పోలీసు కమీషనర్ సి.హెచ్. శ్రీకాంత్ లతో కలిసి స్వీకరించారు. ఈ వేడుకల్లో భాగంగా మంత్రి జిల్లాలో అమలు జరుగుతున్న ప్రగతి మరియు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై ప్రసంగించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పార్లమెంటు సభ్యులు .వి.వి. సత్యనారాయణ, శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, వి.ఎం.ఆర్.డి.ఎ. చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల, జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాధన్, మున్సిపల్ కమిషనర్ లక్షీషా, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జె.సుభద్ర, పోలీసు అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు, జిల్లా అదికారులు, వివిధ శాఖల సిబ్బంది, విద్యార్థులు హాజరయ్యారు.


**ఆకట్టుకున్న ప్రభుత్వ శకటాలు** : జిల్లాలో అమలు జరుగుతున్న పలు సంక్షేమ పథకాల పై ఆయా శాఖలు ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన సందర్శకులను ఆకట్టుకున్నాయి. మొత్తం 10 ప్రభుత్వ శాఖల శకటాలు పాల్గొన్నాయి. పలువురుని ఆకట్టుకున్న శకటాలలో జి.వి.ఎం.సి మొదటి స్థానంలోను, డి.ఆర్.డి.ఎ., శకటానికి రెండవ స్థానం, వి.ఎం.ఆర్.డి.ఎ., కు చెందిన శకటానికి తృతీయ స్థానం దక్కాయి. వైద్య ఆరోగ్య శాఖ శకటానికి నాలుగవస్థానం, డి.డబ్ల్యు అండ్ సి.డి.ఎ., శకటానికి ఐదవస్థానంలో నిలిచాయి. ఈ సందర్భంగా మంత్రి శకటాలకు ప్రత్యేక బహుమతులను అందజేశారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు :**

గవర్నమెంట్ క్వీన్ మేరి పాఠశాల విద్యార్థులు "వందేమాతరం బ్యాలె" నృత్య ప్రదర్శన, పెందుర్తి గవర్నమెంటు హై స్కూలు విద్యార్థులు దేశభక్తి గీతాలకు సంబంధించి నృత్య ప్రదర్శనలు, మేఘాద్రి గెడ్డ ఎ.పి సోషల్ వెల్ఫేర్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన "హమ్ ఇండియా వాలె" భీమిలి కె.జి.బి.వి. స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన "సారే జహాసే సత్య" "హర్ ఘర్ తిరంగ" నృత్య రూపకాలు అలరించాయి. జిల్లా క్రీడాధికారి ఆద్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులు చేసిన విన్యాసాలు అందరిని అలరించాయి. ఉత్తమ సేవలు అందించిన జిల్లా అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బందికి మంత్రి ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం డి.ఆర్.డి.ఎ., పోలీసు, ఎస్.సి కార్పోరేషన్, వైద్య ఆరోగ్య శాఖ, గృహనిర్మాణ శాఖ, వ్యవసాయ శాఖ, డ్వామా, సెట్విస్, పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖ మరియు సాంఘీక సంక్షేమ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రి సందర్శించారు.









VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com